తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

ఎడిటర్: గడ్డం నాగరాజు గౌడ్

94949 23460



https://epaper.tharangalu.in

RNI. TELTEL / 2022 / 83463

జాతీయ దిన ప్రతిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

బుధవారం

01 ఏప్రిల్ 2026

సంపుటి 03

సంచిక 173

పేజీలు 8

వెల రూ.5.00

Published From : Hyderabad,Circulated:Telangana,Andhrapradesh

Epaper: www.tharangalu.in.com





## సరదా వెనుక పొంచి ఉన్న సైబర్ ముప్పు

### ఆకర్షణీయమైన సందేశాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలి

- ఏప్రిల్ ఫూల్స్ డే సాకుతో సైబర్ నేరగాళ్ల పంజా
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న నకిలీ లింకులు, ఆఫర్లు
- అప్రమత్తంగా ఉండాలని సైబర్ క్రైమ్ పోలీసుల హెచ్చరిక

**డెస్క్, మార్చి 31 (తరంగాలు ప్రతినిధి):** ఏప్రిల్ 1వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ ఫూల్స్ డేగా జరుపుకుంటున్న తరుణంలో, సైబర్ క్రైమ్ పోలీసులు ప్రజలకు కీలక హెచ్చరికలు జారీ చేశారు. సరదా కోసం స్నేహితులు పంపే ప్రాంక్ లింకులు, ఫేక్ న్యూస్ వెనుక ప్రమాదకరమైన మాల్వేర్ మరియు ఫిషింగ్ ఎటాక్స్ పొంచి ఉన్నాయని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ముఖ్యంగా సోషల్ మీడియా వేదికలైన వాట్సాప్, ఫేస్‌బుక్ మరియు ఇన్‌స్టాగ్రామ్‌లలో "మీరు బహుమతి గెలుచుకున్నారు", "ఈ లింక్ క్లిక్ చేస్తే వింత కనిపిస్తుంది" వంటి ఆకర్షణీయమైన సందేశాల పట్ల అత్యంత అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు. ఒక్క చిన్న క్లిక్ మీ

మిగతా 2వ పేజిలో..




## కూకట్‌పల్లిలో ఘోర విషాదం

- ఇద్దరు పిల్లలను హతమార్చి తల్లి ఆత్మహత్య
- వివాహేతర సంబంధం కారణంగా కుటుంబంలో కలహాలు
- రెండు చిన్నారుల మృతి.. తల్లి బలవన్మరణం
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**హైదరాబాద్, మార్చి 31 (తరంగాలు ప్రతినిధి):** హైదరాబాద్ నగరంలోని కూకట్‌పల్లిలో హృదయ విదారక ఘటన చోటుచేసుకుంది. భర్త వివాహేతర సంబంధం పెట్టుకున్నాడన్న మనస్తాపంతో ఓ తల్లి తన ఇద్దరు పిల్లలను హతమార్చి, అనంతరం తాను కూడా

మిగతా 2వ పేజిలో..

## నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్?

- మార్జిన్ పెంపు డిమాండ్‌తో నిరవధిక ఆందోళన
- రూ.16కి తగ్గిన లాభాలపై వ్యాపారుల ఆగ్రహం
- సమస్యలు పరిష్కారం అయ్యే వరకు బంద్ కొనసాగింపు

**హైదరాబాద్, మార్చి 31 (తరంగాలు ప్రతినిధి):**




తెలంగాణ రాష్ట్రంలో రేపటి నుంచి చికెన్ దుకాణాలు నిరవధికంగా బంద్ కానున్నాయి. పౌల్ట్రీ కంపెనీలు మార్జిన్‌లు పెంచే వరకు బంద్ కొనసాగిస్తామని చికెన్ షాప్ ఓనర్స్ అసోసియేషన్ ప్రకటించింది. ప్రస్తుతం ఇస్తున్న మార్జిన్ తక్కువగా ఉండటంతో వ్యాపారం నష్టాల్లోకి వెళ్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో పౌల్ట్రీ కంపెనీలు రిటైల్ దుకాణాలకు కిలోకు

మిగతా 2వ పేజిలో..

## తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు..



- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- ఉరుములు, మెరుపులతో వడగళ్ల వాన హెచ్చరిక
- గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురు గాలులు
- హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

2వ పేజిలో..



## యాసంగి పంటకు సాగునీరు అందించాలి: హరీష్ రావు విజ్ఞప్తి

- అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి 1.5 టీఎంసీల పంపింగ్‌కు నిర్ణయం
- సిద్దిపేటలో 50 వేల ఎకరాల పంటలకు ఊరట

**హైదరాబాద్, మార్చి 31 (తరంగాలు ప్రతినిధి):** యాసంగి పంట కాలం పూర్తయ్యేంత వరకు రైతులకు నిరంతర సాగునీరు అందించాలనే లక్ష్యంతో అన్నపూర్ణ రిజర్వాయర్ నుంచి రంగనాయక సాగర్‌కు అదనంగా 1.5 టీఎంసీల నీటిని పంపింగ్ చేయాలని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ నిర్ణయం సిద్దిపేట నియోజకవర్గ రైతులకు పెద్ద ఊరటనిచ్చింది. ఇటీవల అసెంబ్లీ సమావేశాల్లో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి రైతుల సమస్యలను వివరించారు. యాసంగి పంట కాలం పూర్తయ్యే వరకు నీటి సరఫరా కొనసాగించాల్సిన అవసరాన్ని వివరించుతూ లేఖను అందజేశారు.

గత ఐదు సంవత్సరాలుగా రంగనాయక సాగర్ కాల్వల ద్వారా సాగునీరు అందించడం వల్ల సిద్దిపేట నియోజకవర్గంలో పంట దిగుబడులు గణనీయంగా పెరిగాయని హరీష్ రావు లేఖలో పేర్కొన్నారు. ప్రతి ఏడాది సాగు విస్తీర్ణం పెరుగుతూ రైతులకు మంచి లాభాలు కలుగుతున్నాయని వివరించారు. ఈ ఏడాది సుమారు 50 వేల ఎకరాల్లో పంట సాగులో ఉందని, ప్రస్తుతం

మిగతా 2వ పేజిలో..

## ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధే కేంద్రం లక్ష్యం

- రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- అస్సాంలో ఎన్నికల ప్రచార సభల్లో పాల్గొనడం
- ఈశాన్యానికి ప్రధాని మోదీ ప్రాధాన్యం ఇచ్చారని వ్యాఖ్యలు
- అభివృద్ధి, కనెక్టివిటీపై దృష్టి సారించిన కేంద్రం



**గువాహటి, మార్చి 31(తరంగాలు ప్రతినిధి):** అస్సాంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ పలు సభల్లో పాల్గొన్నారు. తేజ్‌పూర్, డెర్గావ్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్వహించిన ఎన్నికల సమావేశాల్లో ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. సభలకు వచ్చిన ప్రజల ఆదరణకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గతంలో ఈశాన్య రాష్ట్రాలు అభివృద్ధి పరంగా వెనుకబడిపోయాయని అన్నారు. కాంగ్రెస్ పాలనలో ఈ ప్రాంతానికి సరైన ప్రాధాన్యం లభించలేదని విమర్శించారు. దేశ ప్రధాన ప్రవాహం నుంచి ఈశాన్యాన్ని దూరం పెట్టారని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఈశాన్య ప్రాంతానికి ప్రత్యేక ప్రాధాన్యం లభించిందని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. అభివృద్ధి, కనెక్టివిటీ, మౌలిక సదుపాయాల కల్పనపై కేంద్ర ప్రభుత్వం దృష్టి సారించిందని పేర్కొన్నారు. ఇప్పుడు ఈశాన్య రాష్ట్రాలు వెనుకబడిన ప్రాంతాలుగా కాకుండా

మిగతా 2వ పేజిలో..

## కేరళ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ

- ఉచిత ఎల్పీజీ, నీటి సరఫరా హామీలు
- మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం
- వృద్ధులు, వితంతువులకు పెన్షన్ పెంపు వాగ్దానం



మిగతా 2వ పేజిలో..

## రాజకీయ రాబందుల్లా కాంగ్రెస్ నేతలు

- ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు
- గుజరాత్‌లో రూ.19,800 కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం
- దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నారంటూ ఆరోపణలు

2వ పేజిలో..

# కూకట్‌పల్లిలో ఘోర విషాదం

➢ మొదటి పేజీ తరువాయి

ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన కైతలాపూర్ రాఘవేంద్ర కాలనీలో తీవ్ర కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, స్రవంతి (28) అనే మహిళ తన భర్తతో కలిసి నివాసం ఉంటోంది. వీరికి కార్తిక్ (12), కౌశిక్ (8) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. కొంతకాలంగా భర్త వేరొక మహిళతో సంబంధం కొనసాగిస్తున్నాడన్న విషయం తెలిసి స్రవంతి తీవ్ర మానసిక వేదనకు గురైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెందిన ఆమె దారుణ నిర్ణయం తీసుకుంది. ముందుగా తన ఇద్దరు కుమారులను హతమార్చి, అనంతరం తాను కూడా ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఘటన వెలుగులోకి రావడంతో స్థానికులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ప్రాథమికంగా కుటుంబ కలహాలు, భర్త వివాహేతర సంబంధమే ఈ ఘటనకు కారణమై ఉండొచ్చని భావిస్తున్నారు. ఈ ఘటనపై పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు. బాధిత కుటుంబ సభ్యులను విచారించి మరిన్ని వివరాలు సేకరిస్తున్నారు. కన్నతల్లి చేతిలోనే పిల్లలు ప్రాణాలు కోల్పోవడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది. ఈ ఘటన కుటుంబ విలువలు, మానసిక ఆరోగ్యంపై ఆలోచింపజేసేలా ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# నేటి నుంచి చికెన్ దుకాణాలు బంద్?

➢ మొదటి పేజీ తరువాయి

రూ.26 మార్జిన్ ఇచ్చేవని, అయితే ఇటీవల అది రూ.16కు తగ్గించారని వ్యాపారులు తెలిపారు. గత ఇరవై ఏళ్లుగా ఒకే విధమైన మార్జిన్ కొనసాగుతుండగా, అకస్మాత్తుగా తగ్గించడం వల్ల తమపై భారమయ్యిందని పేర్కొన్నారు.

కిలోకు కనీసం రూ.30 మార్జిన్ ఇవ్వాలని అసోసియేషన్ డిమాండ్ చేసింది. వ్యాపార నిర్వహణ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో తక్కువ మార్జిన్‌తో దుకాణాలు నడపడం కష్టమైందని తెలిపారు. ఈ కారణంగా నిరవధిక బంద్‌కు పిలుపునిచ్చినట్లు వెల్లడించారు. చికెన్ విక్రయాల ద్వారా వచ్చే లాభాలు తగ్గిపోవడంతో జీవనోపాధి దెబ్బతింటోందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్, అద్దె, కార్మిక ఖర్చులు పెరిగినప్పటికీ ఆదాయం తగ్గడం సమస్యగా మారిందని చెప్పారు. తమ డిమాండ్లను ప్రభుత్వం, పౌల్ట్రీ కంపెనీలు గమనించి త్వరితగతిన పరిష్కారం చేయాలని కోరుతున్నారు. సమస్యలు పరిష్కారమయ్యే వరకు బంద్ కొనసాగుతుందని అసోసియేషన్ స్పష్టం చేసింది. ఈ బంద్ కారణంగా రాష్ట్రంలో చికెన్ సరఫరాపై ప్రభావం పడే అవకాశం ఉంది. వినియోగదారులు తాత్కాలిక ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి నెలకొనే అవకాశం ఉందని వ్యాపార వర్గాలు పేర్కొన్నాయి.

# యాసంగి పంటకు సాగునీరు అందించాలి: హరీష్ రావు విజ్ఞప్తి

రంగనాయక సాగర్‌లో కేవలం 1 టీఎంసీ నీరు మాత్రమే అందుబాటులో ఉందని తెలిపారు. ఇప్పటికే 2.4 టీఎంసీల నీటిని పంపింగ్ చేసినప్పటికీ, యాసంగి పంటకు పూర్తి స్థాయిలో నీరు అందించాలంటే ఇంకా 1.5 టీఎంసీల నీరు అవసరమని లేఖలో వివరించారు. సాగునీటి కొరత కారణంగా రైతులు ఆందోళన చెందుతున్నారని, గత సంవత్సరాల మాదిరిగానే ఈసారి కూడా నీటి సరఫరా నిరంతరం కొనసాగించాలని హరీష్ రావు విజ్ఞప్తి చేశారు. రైతుల పంటలు ఎండిపోకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, వెంటనే ఇరిగేషన్ అధికారులకు నీటిని పంపింగ్ చేయాలని ఆదేశించారు. యాసంగి పంట కాలం ముగిసే వరకు సాగునీటి సరఫరా కొనసాగించాలని స్పష్టం చేశారు. ఈ నిర్ణయంతో సిద్దిపేట ప్రాంత రైతులకు పెద్ద ఉపశమనం లభించింది. పంటల రక్షణకు అవసరమైన నీటి అందుబాటు పెరగడంతో రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం రైతుల ప్రయోజనాల దృష్ట్యా చర్యలు తీసుకుంటోందని అభిప్రాయపడుతున్నారు.

## ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధే కేంద్రం లక్ష్యం

అభివృద్ధి కేంద్రాలుగా మారుతున్నాయని అన్నారు. “అష్టలక్ష్మి”గా భావించే ఈ ప్రాంతం దేశ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని చెప్పారు. రహదారులు, రైల్వేలు, విమానాశ్రయాల అభివృద్ధితో ఈశాన్య ప్రాంతంలో వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయని ఆయన పేర్కొన్నారు. యువతకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తున్నాయని తెలిపారు. ఈశాన్య రాష్ట్రాల సమగ్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. ప్రజల మద్దతుతో అభివృద్ధి కార్యక్రమాలు మరింత వేగంగా ముందుకు సాగుతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఓటీటీలోకి రాధిక తాయ్ కిళవి మూవీ

సీనియర్ నటి రాధికా శరత్‌కుమార్ ప్రధాన పాత్రలో నటించి, సంచలన విజయం సాధించిన తమిళ చిత్రం 'తాయ్ కిళవి'. ఈ చిత్రం తాజాగా డిజిటల్ ప్రియులను అలరించేందుకు సిద్ధమైంది. కేవలం రూ.9 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిన్న సినిమా బాక్సాఫీస్ వద్ద ఏకంగా రూ.75 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టి బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు ఈ సినిమా ఓటీటీ స్ట్రీమింగ్ డేట్ ఖరారైంది. ఏప్రిల్ 10 నుంచి ఈ చిత్రం 'జియో హాట్‌స్టార్' తో పాటు సింప్లీ సౌత్ అనే ఓటీటీలో ఒకేసారి స్ట్రీమింగ్ కాబోతున్నాయి. తమిళంతో పాటు తెలుగులోనూ ఈ చిత్రం డిజిటల్ ప్రేక్షకులకు అందుబాటులోకి రాబోతుంది. శివకుమార్ మురుగేశన్ దర్శకత్వం వహించిన ఈ కామెడీ డ్రామాను ప్రముఖ తమిళ హీరో శివకార్తికేయన్ తన సొంత నిర్మాణ సంస్థ 'శివకార్తికేయన్ ప్రొడక్షన్స్' పతాకంపై నిర్మించారు.

# సరదా వెనుక పొంచి ఉన్న సైబర్ ముప్పు

➢ మొదటి పేజీ తరువాయి

వ్యక్తిగత సమాచారాన్ని హ్యాకర్ల చేతికి చిక్కేలా చేస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. సైబర్ నేరగాళ్లు ఈ రోజును ఒక అవకాశంగా మలచుకుని వినూత్న పద్ధతుల్లో మోసాలకు పాల్పడుతున్నారు. నకిలీ గిఫ్ట్ వోచర్లు, ఉచిత రీఛార్జ్ ఆఫర్లు మరియు సెలబ్రిటీల పేరుతో వచ్చే నకిలీ వార్తలను నిజమని నమ్మి చాలామంది బాధితులుగా మారుతున్నారు. ఈ లింకులను క్లిక్ చేసిన వెంటనే మీ ఫోన్ లేదా కంప్యూటర్ లోకి తెలియకుండానే హానికరమైన సాఫ్ట్‌వేర్ డౌన్‌లోడ్ అయ్యే ప్రమాదం ఉంది. దీనివల్ల మీ బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లు మరియు ఫోటోలు హ్యాకర్ల వశం అవుతాయి. సరదా కోసం చేసే చిన్న పొరపాటు మీ ఆర్థిక భద్రతకే ముప్పుగా పరిణమించవచ్చు.

ఇటీవలి కాలంలో ‘డీప్ ఫేక్’ టెక్నాలజీని ఉపయోగించి ప్రముఖుల వీడియోలను సృష్టించి తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం ఎక్కువైంది. ఏప్రిల్ ఫూల్స్ డే పేరుతో ఇలాంటి వీడియోలను వైరల్ చేసి ప్రజలను అయోమయానికి గురిచేస్తున్నారు. సైబర్ క్రైమ్ విభాగం సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లపై నిరంతర నిఘా ఉంచింది. ఎవరైనా ఉద్దేశపూర్వకంగా భయాందోళనలు కలిగించే వార్తలను లేదా అశ్లీల ప్రాంక్ వీడియోలను షేర్ చేస్తే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. గ్రూపు అడ్మిన్లు కూడా తమ గ్రూపులలో వచ్చే సమాచారాన్ని ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలని సూచించారు.

ముఖ్యంగా బ్యాంకింగ్ లావాదేవీలకు సంబంధించి వచ్చే ఫేక్ కాల్స్ మరియు ఎస్ఎంఎస్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలి. “మీ అకౌంట్ బ్లాక్ అయింది” లేదా “కేవైసీ అప్‌డేట్ చేయకపోతే సేవలు నిలిచిపోతాయి” వంటి సందేశాలు పంపి, ఆపై ఏప్రిల్ ఫూల్ అని చెప్పే అవకాశం ఉంది. ఇలాంటి సమయంలో పొరపాటున కూడా మీ ఓటీపీ లేదా పిన్ నంబర్లను ఎవరికీ చెప్పకూడదు. బ్యాంకులు ఎప్పుడూ ఫోన్ లో వ్యక్తిగత వివరాలు అడగవనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. సైబర్ భద్రతపై అవగాహన పెంచుకోవడం ద్వారానే ఇలాంటి ఆధునిక కాలపు మోసాల నుండి మనల్ని మనం రక్షించుకోవచ్చు. ఏప్రిల్ ఫూల్స్ డేని ఆరోగ్యకరమైన హాస్యంతో జరుపుకోవాలని, డిజిటల్ ప్రపంచంలో అప్రమత్తత వీడకూడదని నిపుణులు కోరుతున్నారు. తెలియని వ్యక్తుల నుండి వచ్చే లింకులను క్లిక్ చేయవద్దు, అనుమానాస్పద యాప్‌లను ఇన్‌స్టాల్ చేయవద్దు. ఒకవేళ మీరు సైబర్ మోసానికి గురైతే వెంటనే ‘1930’ హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలి లేదా సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి. మీ స్నేహితులకు మరియు కుటుంబ సభ్యులకు కూడా ఈ భద్రతా సూచనలను తెలియజేయండి. సురక్షితమైన ఇంటర్నెట్ వాడకమే సైబర్ నేరగాళ్లకు మనం ఇచ్చే గట్టి సమాధానం.

# తెలంగాణలో ఐదు రోజుల పాటు వర్షాలు..

- పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్
- ఉరుములు, మెరుపులతో వడగళ్ల వాన హెచ్చరిక
- గంటకు 50-60 కి.మీ వేగంతో ఈదురు గాలులు
- హైదరాబాద్‌లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు

**హైదరాబాద్, మార్చి 31 (తరంగాలు ప్రతినిధి):** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే ఐదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఈరోజు, రేపు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వడగళ్ల వాన కురిసే అవకాశముందని హెచ్చరించింది. గంటకు 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. వడగళ్ల వానతో పాటు గాలివానలు కూడా తీవ్రంగా ఉండే అవకాశం ఉండడంతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. ఈరోజు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసింది. రేపు కామారెడ్డి, సంగారెడ్డి, మెదక్, వికారాబాద్ జిల్లాలకు కూడా ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. హైదరాబాద్ నగరంలో ఆకాశం మేఘావృతంగా ఉండి తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని పేర్కొంది. నగర ప్రజలు వర్షాల దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని సూచించింది.

వ్యవసాయదారులు తమ పంటలను రక్షించుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. వడగళ్ల వాన ప్రభావంతో పంటలకు నష్టం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రజలు అవసరమైన జాగ్రత్తలు పాటించాలని, ముఖ్యంగా ఈదురు గాలులు, మెరుపుల సమయంలో బయటకు వెళ్లకుండా ఉండాలని వాతావరణ శాఖ హెచ్చరించింది.

# కేరళ ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేసిన బీజేపీ

- ఉచిత ఎల్పీజీ, నీటి సరఫరా హామీలు
- మహిళలకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం
- వృద్ధులు, వితంతువులకు పెన్షన్ పెంపు వాగ్దానం

**తిరువనంతపురం, మార్చి 31 (తరంగాలు ప్రతినిధి):**

కేరళ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ సందర్భంగా పలు సంక్షేమ పథకాలను ప్రకటిస్తూ ప్రజలను ఆకర్షించేలా పార్టీ హామీలు ఇచ్చింది. పేద కుటుంబాలకు సంవత్సరానికి రెండు ఉచిత ఎల్పీజీ సిలిండర్లు అందిస్తామని ప్రకటించారు. ఓనం పండుగ సందర్భంగా ఒకటి, క్రిస్మస్ పండుగ సమయంలో మరో సిలిండర్ అందజేస్తామని తెలిపారు. ఈ పథకం ద్వారా పేద కుటుంబాలకు ఉపశమనం కలిగిస్తామని పేర్కొన్నారు. ప్రతి ఇంటికి నెలకు 20,000 లీటర్ల వరకు ఉచితంగా తాగునీరు అందిస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. ఈ చర్యతో ప్రజలకు నీటి సమస్యలు తగ్గుతాయని పార్టీ నాయకత్వం అభిప్రాయపడుతోంది. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న కుటుంబాల మహిళలకు ‘భక్ష్య ఆరోగ్య సురక్ష కార్డు’ ద్వారా నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని తెలిపారు. మహిళల ఆర్థిక భద్రతను పెంపొందించే లక్ష్యంతో ఈ పథకం ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు.

వితంతువులు, పేద మహిళలు, 70 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు నెలకు రూ.3,000 పెన్షన్ అందిస్తామని హామీ ఇచ్చారు. వృద్ధుల సంక్షేమం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేనిఫెస్టో విడుదల కార్యక్రమం తిరువనంతపురంలో జరిగింది. కేరళ ప్రజల సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా ఈ హామీలను అమలు చేస్తామని బీజేపీ నాయకత్వం స్పష్టం చేసింది.


## విమర్శలను పట్టించుకోవడం మానేశా

**నిర్మాత కొణిదెల నీహారిక**

తాను ఏం చేసినా కొందరు విమర్శిస్తూనే ఉన్నారని, అందుకే అలాంటివారిని పట్టించుకోవడం మానేసినట్లు నిర్మాత నిహారిక చెప్పారు. ఆమె సొంత బ్యానర్‌పై వస్తోన్న చిత్రం 'రాకాస' సంగీత్ శోభన్, నయన్ సారిక ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమాకు మానస శర్మ దర్శకురాలు. ఈ మూవీ ఏప్రిల్ 3న విడుదల కానుంది. ఈ సందర్భంగా టీమ్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది. అందులో నిహారిక మాట్లాడుతూ.. నిర్మాతగా కెరీర్ ప్రారంభించగానే ఎన్నో విమర్శలు ఎదురయ్యాయని అన్నారు. కమిటీ కుర్రోళ్లుతో 11 మంది కొత్త వాళ్లను పరిచయం చేశాను. అప్పుడు చాలామంది కామెంట్స్ చేశారు. ఎందుకు చేస్తున్నావు ఇదంతా.. తెలిసిన వాళ్లతో సినిమాలు చేయచ్చు కదా అన్నారు.

# రాజకీయ రాబందుల్లా కాంగ్రెస్ నేతలు

- ప్రధాని మోదీ తీవ్ర విమర్శలు
- గుజరాత్‌లో రూ.19,800 కోట్ల ప్రాజెక్టుల ప్రారంభం
- దేశ ఐక్యతను దెబ్బతీస్తున్నారంటూ ఆరోపణలు



గుజరాత్, మార్చి 31 (తరంగాలు ప్రతినిధి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. గుజరాత్‌లోని వావ్-థరాడ్‌లో రూ.19,800 కోట్లకు పైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులను ప్రారంభించిన సందర్భంగా మాట్లాడుతూ, కాంగ్రెస్ నేతలు రాజకీయ రాబందుల్లా తయారయ్యారని మండిపడ్డారు.

ప్రపంచవ్యాప్తంగా ఇంధన, భౌగోళిక రాజకీయ సవాళ్లు ఉన్నప్పటికీ భారత్ స్థిరంగా నిలిచిందని మోదీ పేర్కొన్నారు. విదేశాంగ విధానం, ప్రజల ఐక్యత వల్ల దేశం ఈ పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొంటోందని చెప్పారు. ఇతర దేశాల్లో ఇంధన ధరలు 10 నుంచి 25 శాతం పెరిగినా, భారత్‌లో ప్రజలపై భారాన్ని తగ్గించే చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ వాస్తవాలను కాంగ్రెస్ గుర్తించకపోగా దేశంలో వదంతులు వ్యాపింపజేస్తోందని మోదీ ఆరోపించారు. దేశానికి ఐక్యత అవసరమైన సమయంలో కాంగ్రెస్ రాజకీయ లాభాల కోసం భయాందోళనలు సృష్టిస్తోందని విమర్శించారు. ప్రజలను క్యూలలో నిలబెట్టి లాభం పొందాలనే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. డీసా ఎయిర్‌బేస్ ప్రారంభంపై కూడా ప్రధాని స్పందించారు. అంతర్జాతీయ సరిహద్దుకు సమీపంలో ఉన్న ఈ ఎయిర్‌బేస్ దేశ భద్రతకు కీలకమని పేర్కొన్నారు. తాను గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభమైన ఈ ప్రాజెక్టు, అప్పటి కేంద్ర ప్రభుత్వం కారణంగా ఆలస్యమైందని విమర్శించారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టును పూర్తి చేయడం దేశ రక్షణ సామర్థ్యాన్ని పెంచుతుందని మోదీ తెలిపారు. గతంలో ఫైళ్లను నిలిపివేసి ప్రాజెక్టును అడ్డుకున్నారని కాంగ్రెస్‌పై విమర్శలు గుప్పించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన గ్లోబల్ ఏఐ సమ్మిట్‌లో ప్రపంచ దేశాలు భారత్‌ను ప్రశంసిస్తుండగా, కాంగ్రెస్ మాత్రం దేశ ప్రతిష్ఠను దెబ్బతీసేలా మాట్లాడుతోందని మోదీ ఆరోపించారు. దేశ ప్రయోజనాలకన్నా రాజకీయ ప్రయోజనాలకే ప్రాధాన్యం ఇస్తోందని విమర్శించారు. దేశం ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించాలంటే ప్రజల ఐక్యత అవసరమని ప్రధాని పిలుపునిచ్చారు. అభివృద్ధి, భద్రత, ఐక్యత లక్ష్యంగా ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు.

THARANGALU DAILY NEWS
బుధవారం, 01 ఏప్రిల్, 2026
జాతీయ దిన పత్రిక
తరంగాలు

## యూనిఫామ్ లను పంపిణీ చేసిన ఉప సర్పంచ్ ముక్కెర గంగరాజు



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 31,(తరంగాలు):** తమ్మడపల్లి జి గ్రామంలో స్థానిక సర్పంచ్ అన్నం స్వప్నబ్రహ్మ రెడ్డి ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రంలో నిర్వహించిన పిల్లలకు (3-6 సం.) యూనిఫామ్ ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని పంపిణీ చేసిన స్థానిక ఉప సర్పంచ్ ముక్కెర గంగరాజు .అలాగే అనంతరం ఈసీసిఈ రోజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్వైజర్ అనిత, వార్డ్ సభ్యులు మహమ్మద్ అంకూష్, సొన్నాయిల నాగరాజు, నక్క అజయ్, కూరపాటి విజయ్ కుమార్, గాదె మౌనికఅంబేద్కర్ , అంగన్వాడీ టీచర్లు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5న మంచిర్యాలలో జరిగే తుడుం దెబ్బ రాష్ట్ర స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

- తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసం నరసింహారావు



**ఇల్లందు ప్రతినిధి మార్చి 31, ( తరంగాలు ):** జోడేఘాట్ లో రాష్ట్ర మహాసభలు జరుపుకొని సంవత్సరం కావస్తున్న సందర్భంగా, అన్ని రాష్ట్ర కమిటీలు ఒకే గొడుగు కిందకు వచ్చి పనిచేయాలని, మంచిర్యాలలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో తీర్మానించడం జరిగింది. రాష్ట్ర కమిటీ పనితీరు,సభ్యుల ప్రక్షాళన, జాతీయ రాష్ట్ర కమిటీల నిర్మాణం చేయాలని తీర్మానించడం జరిగింది. అందులో భాగంగానే భవిష్యత్తు ఉద్యమ కార్యచరణ ఈనెల తేదీ 5 ఆదివారం రోజున సమయం 10,30 గంటలకు మంచిర్యాల్ మార్క్స్ భవన్ బస్టాండ్ వెనకాల ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం ఏర్పాటు చేయనున్నారు. కావున తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న తుడుం దెబ్బ సంఘాలు, జాతీయ రాష్ట్ర నాయకులు, అనుబంధ సంఘాలు,రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు సకాలంలో హాజరై సమావేశాన్ని జయప్రదం చేయాలని, తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఈసం నరసింహారావు ప్రకటనలో తెలిపారు.

## ఇల్లందు గ్యాస్ ఏజెన్సీ వద్ద ఉద్రిక్తత



**ఇల్లందు ప్రతినిధి మార్చి 31,( తరంగాలు ):** ఇల్లందులోని ఓ గ్యాస్ ఏజెన్సీ వద్ద ఉద్రిక్తత నెలకొంది. వినియోగదారులు గ్యాస్ బుక్ చెయ్యకపోయినా, వినియోగదారుల సెల్ ఫోన్ లకు డెలివరీ అయినట్లు మెసేజ్ లు రావడంతో ఆందోళన చెందుతున్నారు. గ్యాస్ ఏజెన్సీ వద్దకు వెళ్లి గ్యాస్ ఏజెన్సీ స్టాఫ్ ని వివరణ అడగగా మాకు సంబంధం లేదని వినియోగదారుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తెలిపారు. అధికారుల స్పందించి ఈ గ్యాస్ ఏజెన్సీ పై విచారణ చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేశారు.

## వస్త్రం తండా అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తా

- సర్పంచ్ ధనావత్ లలిత మధు నాయక్

**నల్గొండ అర్సీ, మార్చ్ 31, తరంగాలు :**




వస్త్రం తండా అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తున్నామని గ్రామ సర్పంచ్ ధనావత్ లలిత మధు నాయక్ అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, తనను గ్రామ ప్రజలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని అన్నారు. గ్రామానికి 22 ఇండ్లు మంజూరు అయ్యాయని, ఆయన నిర్మాణం కూడా పూర్తి కావచ్చిందని అన్నారు. రానున్న ఐదు సంవత్సరాల కాలంలో గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేసి చూపెడతామని అన్నారు. నన్ను మా గ్రామ ప్రజలు ఏకగ్రీవంతో ఎన్నుకోవడం సంతోషం వారికి అన్నివేళలా నేను ఏ సమస్యలు రాకుండా చూసుకుంటాను, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ధనావత్ రాందాస్, ఇస్లావత్ జగన్ ,నగర బాలకోటి , లావుడి రవి,నగర రామకోటి పాల్గొన్నారు

# మాజీ ఎమ్మెల్యే రాజయ్యను కలిసిన మండల బీఆర్ఎస్ కన్వీనర్ పెంతల రాజ్ కుమార్




**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 31,(తరంగాలు):** హన్మకొండలోని డాక్టర్ తాటికొండ రాజయ్య క్యాంపు కార్యాలయంలో ఇటీవల నూతనంగా జఫర్గడ్ మండల కన్వీనర్గా నియమితులైన పెంతల రాజ్ కుమార్ మండల ముఖ్య నాయకులతో కలిసి స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నాయకులు పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా డా. రాజయ్య మాట్లాడుతూ, స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో బీ ఆర్ ఎస్ పార్టీని గ్రామ స్థాయి వరకు మరింత బలోపేతం చేయడానికి కట్టుదిట్టమైన కార్యాచరణ చేపట్టినట్లు తెలిపారు.

కెసిఆర్ నాయకత్వంలో, కేటిఆర్ మార్గదర్శకంలో అన్ని మండలాల్లో కన్వీనర్లను నియమించడం జరిగిందన్నారు.నియమితులైన కన్వీనర్లు మండల ఇంచార్జులు, కోఆర్డినేటర్లు, ముఖ్య నాయకులతో సమన్వయంగా పని చేస్తూ పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేఖ విధానాలను వివరించి పార్టీకి మరింత మద్దతు సంపాదించాలన్నారు.6 గ్యారంటీలు ,420 హామీల పేరుతో ప్రజలను మోసం చేసిన విషయాన్ని వివరించాలి.అలాగే రాబోయే రాజకీయ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి నాయకుడు, కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, గ్రామ స్థాయి నుండి నియోజకవర్గ స్థాయి వరకు బలమైన వ్యవస్థను ఏర్పరచాలని పిలుపునిచ్చారు. ఐక్యంగా పనిచేస్తే పార్టీకి మరింత విజయాలు సాధ్యమవుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. మాజీ ఎంపీటీసీ సోమిరెడ్డి టిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మారపెల్లి కరుణాకర్,గబ్బెటి కొమరయ్య, కొడారి యాకయ్య, గొనె సంపత్, పులి ధనుంజయ్ గోనె శ్రీధర్ ఓరుగంటి రవి బోరగాని రాజు పూస శ్రీను ఇల్లందుల రాజు నక్క అశోక్ పులి రాజు చిక్కుడు నాగయ్య పెంతాల మల్లయ్య రాకేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యత ప్రమాణాలను పాటించాలి

- ట్యాగ్ ఐన మిల్లులకే ధాన్యాన్ని తరలించాలి
- రైతులు కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి
- సెంటర్ ఇన్చార్జిలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- నిబంధనలను ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు
- డిఆర్డివో,జెడ్పి సీఈవో రామ్ రెడ్డి



**వరంగల్ ప్రతినిధి,మార్చ్ 31, తరంగాలు :** వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని డిఆర్డిఓ, జెడ్పి సీఈవో రామ్ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వాహకులకు సూచించారు. మంగళవారం డిఆర్డిఏ కార్యాలయంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్) రాణి రుద్రమదేవి జిల్లా సమైక్య ఆధ్వర్యంలో పర్వతగిరి మండలలంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులకు, ట్యాబ్ ఆపరేటర్లకు, సెంటర్ ఇన్చార్జి లకు సెర్ప్ సిబ్బందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి డిఆర్డిఓ రాంరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దళారి వ్యవస్థ నిర్మూలించి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలనే దృఢమైన సంకల్పంతోనే రాష్ట్ర ప్రభుత్వం ఊరూరా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.




కేటాయించిన మిల్లులకే వరి ధాన్యాన్ని తరలించాలని నిర్వాహకులకు సూచించారు. సెంటర్లో మౌలిక వసతులు కల్పించాలని, సెంటర్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. సెంటర్ ఇన్చార్జీలు (వివో ఏలు) బాధ్యతయుతంగా వ్యవహరించాలని, నిబంధనలను ఉల్లంఘిస్తే శాఖ పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అడిషనల్ డిఆర్డిఓ రేణుకాదేవి, మార్కెటింగ్ డిపిఎం దాసు, ఇతర డిపిఎంలు రేవతి, వరలక్ష్మి, జిల్లా సమస్య అధ్యక్ష కార్యదర్శి కోశాధికారులు రజిత, స్వప్న, ఉమా, ఏపీఎంలు సుధాకర్, రాజీరు,సీసీలు గోలి కొమురయ్య,సుధాకర్, శ్యాంసన్, సెంటర్ ఇన్చార్జీలు వివోఏలు, మహేశ్వరి, నర్మదా, జ్యోతి,రాధిక, రేణుక, పర్వతగిరి మండలంలోని వివిధ గ్రామాల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల (కమిటీ మెంబర్లు) నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

# బంగారి కుంట తండా గ్రామాభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తాం

గ్రామ సర్పంచ్ మూడవత్ సేవ నాయక్

నల్లగొండ అర్సీ, మార్చి 31,తరంగాలు :బంగారి కుంట తండా గ్రామ అభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తామని ఆ గ్రామ సర్పంచ్ మూడవత్ సేవా నాయక్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో 17 మందికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని అన్నారు.ఇంకా ఇల్లు లేని పేద వాళ్లకు ఇండ్లు వచ్చే అవకాశం ఉందన్నారు. తనను గ్రామ సర్పంచ్ గా గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు.రానున్న కాలంలో గ్రామాన్ని ఇంకా అభివృద్ధి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సూర్య నాయక్ మాట్లాడుతూ బంగారి కుంట తండా గ్రామపంచాయతీ పరిధిలో చింత చెట్టు తండా గ్రామం కూడా వస్తున్నరు. రేవంత్ రెడ్డి పాలన తెలంగాణ రాష్ట్రంలో చాలా బాగుందని అన్నారు.ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలన్నీ కూడా విజయవంతంగా కొనసాగుతున్నాయని అన్నారు.



# నిరుద్యోగులను మోసం చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు



- ఏఐవైఎఫ్డివై జాతీయ సహాయ కార్యదర్శి గాదగోని రవి
- ఏఐవైఎఫ్డివై జిల్లా నూతన కమిటీ ఎన్నిక

వరంగల్ ప్రతినిధి, మార్చి 31,తరంగాలు: నిరుద్యోగులను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు మోసం చేస్తున్నాయని ఏఐవైఎఫ్డివై జాతీయ సహాయ కార్యదర్శి గాదగోని రవి అన్నారు. వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద గల ఓంకార్ భవన్ లో అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య - ఏఐవైఎఫ్డివై ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్డివై జిల్లా కమిటీ సభ్యుడు పరుమల్ల గోవర్ధన్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏ ఐ ఎఫ్ డి వై జాతీయ సహాయ కార్యదర్శి గాదగోని రవి హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధికి వెన్నుముకైనా యువతను నిర్వీర్యం చేసే దిశగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అడుగులు వేస్తున్నాయని అన్నారు.కేంద్ర రాష్ట్రాల బడ్జెట్లో యువతను నీరుగార్చే విధంగా బడ్జెట్ ను కేటాయించారని అన్నారు. పాలకుల నిర్లక్ష్యంతో దేశంలోను, రాష్ట్రంలోనూ నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది కేంద్ర ప్రభుత్వం సంవత్సరానికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి మూడు దఫాలుగా కేంద్రాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం నిరుద్యోగుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపెడుతుందని అన్నారు.అదేవిధంగా ప్రభుత్వ రంగ సంస్థలను ఆదాని, అంబానీలకు కార్పొరేట్ సంస్థలకు ముట్టజెప్పి ప్రధాని నరేంద్ర మోడీ వాళ్లకు కొమ్ముగాస్తున్నారని అన్నారు. తెలంగాణ ఏర్పడితే ఇంటికో ఉద్యోగం ఇస్తామని, నిరుద్యోగ భృతి ఇస్తామని గత టిఆర్ఎస్ ప్రభుత్వం నిరుద్యోగులను మోసం చేయగా ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కూడా నిరుద్యోగులకు ఉద్యోగాల భర్తీ, ఉపాధి అవకాశాలు, నిరుద్యోగ భృతి, జాబ్ క్యాలెండర్ ప్రకటనల పేరుతో కాలయాపన చేస్తుందని అన్నారు. అభివృద్ధి పేరుతో పెట్టుబడుదారులకు, కార్పొరేట్ శక్తులకు ఎర్రతి వాచి పరిచి నిరుద్యోగుల పొట్ట కొట్టి ప్రైవేట్ కార్పొరేట్ శక్తులకు దారదత్తం చేస్తున్నారని అన్నారు. ఇలాంటి పరిస్థితులలో పాలకవర్గాలు యువజన వ్యతిరేక విధానాలను ఎండగట్టే రాజీలేని పోరాటాలకు అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య - ఏ ఐ ఎఫ్ డి వై నడుము కట్టి యువజన అభ్యున్నతికి పోరాడాలని యువతీ,యువకులందరిని కలుపుకొని మరింత ముందుకు సాగాలని వారు అన్నారు.అనంతరం అఖిల భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య - ఏ ఐ ఎఫ్ డి వై 17 మందితో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్ష కార్యదర్శులుగా పరమల్ల గోవర్ధన్ రాజు, మందరవి ఎన్నికయ్యారు ఉపాధ్యక్షులు జక్కా అశోక్, సంగతి కిరణ్, బోడ కమలాకర్, సహాయ కార్యదర్శులు ఉడత బిక్షపతి, లక్క సునీల్ కుమార్, దార శివ, ఎండి రఫీ, జిల్లా కమిటీ సభ్యులు జట్టు రాజు, ఎండి రఫీ, శ్రీనివాస్, సురేష్, సాంబరాజు, ఉడుత అశోక్, ఎండి ఖాజా ఎన్నికయ్యారు.

# అంబేద్కర్,జగ్జీవన్ రామ్ జయంతులను ఘనంగా నిర్వహించాలి

- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద




**వరంగల్ ప్రతినిధి,మార్చి 31,తరంగాలు :** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ మరియు డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్‌లో సంబంధిత శాఖల అధికారులు, దళిత సంఘాల నాయకులతో సమావేశమైన కలెక్టర్, జయంతి నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మహనీయుల ఆశయాలను ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా అన్ని స్థాయిల్లో సమన్వయంతో ఏర్పాట్లు చేసి కార్యక్రమాలను విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశంలో ఆదనవు కలెక్టర్ వై వి.గణేష్ సంబంధిత అధికారులు, దళిత సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు

# ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాలు



**జఫర్గడ్ ప్రతినిధి, మార్చ్ 31,(తరంగాలు)**: స్థానిక సర్పంచ్ గ్రామాభిరుద్ది కమిటీ చైర్మెన్ అన్నం స్వప్న బ్రహ్మారెడ్డీకి గ్రామస్థులు ఇటీవలే కాలంలో అనేక పశువులు మరణించిన విషయం వారి దృష్టికి తీసుకువెళ్లగ అందుకు వారు వెంటనే స్పందించి జిల్లా,మండల పశువైద్యాధికారులతో మాట్లాడి తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పశువులలో ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరిగిందీ.ఈ కార్యక్రమం స్థానిక ఉప సర్పంచ్ ముక్కెర గంగరాజు అధ్యక్షతన జరుగగా మండల పశువైద్యాధికారి డాక్టర్ సినపెల్లి రజిత డాక్టర్ సారంగపాని సహాయ సంచాలకులు కలిసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మెన్ గుజ్జరీ రాజు, పశు వైద్య సిబ్బంది చిలువేరు నగేష్,దివ్య,వార్డ్ మెంబర్స్ కూరపాటి విజయ్ కుమార్ మందపూరి వాణి, ఎండీ అంకుష్ రైతులు దిడ్డి రాజహంషా నరేష్, రవి, ఎల్లుసా తదితరులు పాల్గోన్నారు.

# కార్మికుల సంక్షేమ సేవల్లో పారదర్శకతను మరింత బలోపేతం చేస్తాం





- వరంగల్ జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్ ప్రతినిధి,మార్చి 31,తరంగాలు :** కార్మికుల సంక్షేమ సేవల్లో పారదర్శకతను మరింత బలోపేతం చేస్తామని జిల్లా కలెక్టర్ డా.సత్య శారద తెలిపారు.తెలంగాణ భవన మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పనితీరుకు సంబంధించి జిల్లా కలెక్టర్ కార్యాలయానికి అందిన ఫిర్యాదులపై సమీక్షించేందుకు, కార్మిక శాఖ అధికారులు మరియు గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కార్మికుల నమోదు (రిజిస్ట్రేషన్), క్లెయిమ్ దరఖాస్తుల సమర్పణ, పరిశీలన, ఆమోద ప్రక్రియలు పూర్తిగా పారదర్శకంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యంగా ఈ ప్రక్రియలో మధ్యవర్తులు జోక్యం పెరుగుతుండటంతో నిజమైన లబ్ధిదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీనివల్ల వ్యవస్థపై విశ్వాసం దెబ్బతింటోందని ఆందోళన వ్యక్తం చేశారు.మధ్యవర్తుల ప్రమేయాన్ని పూర్తిగా అరికట్టేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు. క్లెయిమ్‌ల ప్రాసెసింగ్‌లో ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేయాలని స్పష్టం చేశారు.ఈ నేపథ్యంలో, కార్మిక శాఖ అధికారులు మరియు గుర్తింపు పొందిన ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి, క్లెయిమ్‌ల పరిశీలన మరియు ఆమోద ప్రక్రియను పర్యవేక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.కార్మికులు ఎటువంటి జోక్యం లేకుండా నేరుగా సంక్షేమ సేవలను పొందేలా వ్యవస్థను పునర్‌వ్యవస్థీకరించాలని, ప్రతి దశలో పారదర్శకత, జవాబుదారీతనం, విశ్వసనీయత ఉండేలా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.

అదేవిధంగా, తీసుకోవాల్సిన చర్యలపై సమగ్ర నివేదికను సిద్ధం చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని కార్మిక శాఖ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో సంబంధిత శాఖ అధికారులు, ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# నేర నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలి


- వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్
- ఎన్‌ఫోర్స్మెంట్ విధులపై ప్రత్యేక దృష్టి
- అక్రమ కార్యకలాపాలపై కట్టుదిట్టమైన నిఘా
- పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం

**వరంగల్ ప్రతినిధి , మార్చి 31, తరంగాలు** : వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాల నియంత్రణకు ఎన్‌ఫోర్స్మెంట్ విధులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులకు సూచించారు. మంగళవారం కాకతీయ మెడికల్ కళాశాలలో నిర్వహించిన నేర సమీక్షా సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు.

ఈ సమావేశంలో పెండింగ్ కేసులు, నిందితుల అరెస్టులు, దర్యాప్తులో ఉన్న కేసులు, వారెంట్ల అమలు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. పోలీస్ సిబ్బంది పనితీరుపై కూడా కమిషనర్ వివరాలు తెలుసుకున్నారు. నేరాల నియంత్రణకు మరింత సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. అక్రమ ఇసుక రవాణా, గుట్కా విక్రయాలు, రేషన్ బియ్యం దుర్వినియోగం, పేకాట, బెట్టింగ్ వంటి అక్రమ కార్యకలాపాలను కట్టడి చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎన్‌ఫోర్స్మెంట్ చర్యలను బలోపేతం చేయాలని చెప్పారు.గంజాయి విక్రయాలకు పాల్పడే మూలాలను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. వినియోగదారులను మాత్రమే కాకుండా సరఫరా చేసే వ్యక్తులను కూడా పట్టుకునేలా ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. చోరీలు నివారించేందుకు హిస్టరీ షీట్లు తెరవడం, అధికంగా చోరీలు జరిగే ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం, వాటిని జియోట్యాగింగ్‌కు అనుసంధానం చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో కాలనీల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేపట్టాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణ కోసం 'అరైవ్-అలైవ్' కార్యక్రమం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని, ప్రతి స్టేషన్ పరిధిలో వినూత్న కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. రాబోయే హనుమాన్ జయంతి వేడుకలు ప్రశాంతంగా జరగేందుకు ముందస్తు బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో పలువురు డిసిపిలు, ఏసిపిలు, ఇన్‌స్పెక్టర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# హుస్సేన్ నాయక్ ను కలిసి వినతి పత్రం అందించిన సర్పంచులు



**తరంగాలు, మార్చి :31, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

ఖానాపురం మండలం లోని ప్రతిపక్ష బి.ఆర్.ఎస్ పార్టీ సర్పంచులుగా గెలిచిన 9 గ్రామాలకు మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మెటీరియల్ కాంపోనెంట్ నిలుపుదల గురించి జాతీయ ఎస్టీ కమిషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖానాపురం మండలంలో 21 గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ 12, బిఆర్ఎస్ పార్టీ 9 గ్రామ పంచాయతీలకు సర్పంచులు గా ఉన్నారు కానీ ( ఎంజిఎన్ఆర్ఈజిఎస్) పథకం క్రింద మంజూరైన మెటీరియల్ కాంపోనెంట్ నిధులను అన్ని గ్రామాలలో కేటాయించకుండా కేవలం అధికార పార్టీ సర్పంచులుగా గెలిచిన గ్రామాలకి అట్టి నిధులను కేటాయించి మా 9 గ్రామాలకు అన్యాయం చేస్తున్నారని, అధికార పార్టీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ప్రోద్బలంతో జిల్లా కలెక్టర్ మరియు డి.ఆర్.డి.ఓ పిడి అందరూ కలిసి మాకు మా గ్రామాలకు అన్యాయం చేస్తున్నారని ఎలాగైనా మా గిరిజన గ్రామాలకు న్యాయం చేయాలని హుస్సేన్ నాయక్ ను కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు ధర్మరావుపేట సర్పంచ్ మాద్రాజు వెంకన్న, నాజీ తండా సర్పంచ్ జ్యోతి బాలకిషన్, భద్రు తండా సర్పంచ్ బానోత్ వీరన్న, కొర్తి మాటు తండా సర్పంచ్ లకావత్ వసంత ప్రవీణ్, మండల యూత్ అధ్యక్షుడు బానోత్ శ్రీనివాస్ నాయక్ పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ సాధారణ బడ్జెట్ సమావేశం ఏర్పాటు

- హాజరైన స్థానిక ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి




**తరంగాలు, మార్చి:31, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

నర్సంపేట పట్టణ మున్సిపాలిటీ సాధారణ వార్షిక బడ్జెట్( 2026- 20 27 ) సమావేశం మున్సిపల్ సమావేశ మందిరంలో చైర్పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అధ్యక్షతన సమావేశం నిర్వహించగా స్థానిక శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి పాల్గొని మాట్లాడుతూ ప్రణాళిక ప్రకారం నిధుల కేటాయింపులు చేసి, అభివృద్ధికి కృషి చేయాలని, అధికారులు, పాలక వర్గానికి సూచించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ గణేష్, మున్సిపల్ కమిషనర్ కాటం భాస్కర్, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

జాతీయ దిన పత్రిక

తరంగాలు

## “యంగ్ డైనమిక్ సర్పంచ్ గా అవార్డు అందుకున్న--- దాసరి రమేష్ “



**తరంగాలు, మార్చి:31, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ యాజమాన్యం వరంగల్ జిల్లా వారి ఆధ్వర్యంలో సమిష్టిగా నిర్వహించిన ఉగాది పురస్కారాలు 2026 కు సంబంధించి ఉత్తమ యంగ్ డైనమిక్ సర్పంచ్ గా ఖానాపురం మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ దాసరి రమేష్ కు హనుమకొండ లోని ప్రెస్ క్లబ్ లో శాలువాతో సత్కరించి, ఉత్తమ యంగ్ డైనమిక్ సర్పంచ్ అవార్డును అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ అనతి కాలంలోనే నన్ను గుర్తించి ఈ గొప్ప అవార్డును అందించడం గర్వంగా ఉందని, మీరు అందించిన స్ఫూర్తితో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు అందరి ఐక్యత, సహకారంతో ముందుకు వెళుతూ గ్రామాన్ని ఉత్తమ గ్రామంగా తీర్చి దిద్దుతానని అన్నారు.

# రాణి రుద్రమ అవార్డు అందుకున్న సర్పంచ్ ఆబోతు శ్రీలత- అశోక్






**తరంగాలు, మార్చి:31, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

అంజలి మీడియా గ్రూప్, అందరి టీవీ యాజమాన్యం వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో సమిష్టిగా నిర్వహించిన ఉగాది పురస్కారాలు 2026 సంవత్సరానికి గాను రాణి రుద్రమదేవి అవార్డును ఖానాపురం మండలం లోని మనుబోతుల గడ్డ గ్రామ పంచాయితీ సర్పంచ్ ఆబోతు శ్రీలత అశోక్ ను ఎంపిక చేసి హనుమకొండలోని ప్రెస్ క్లబ్ లో శాలువాతో సత్కరించి రాణి రుద్రమదేవి అవార్డును సర్పంచ్ కు అందజేశారు. సర్పంచ్ శ్రీలత అశోక్ మాట్లాడుతూ అనతి కాలంలోనే గుర్తించి గొప్ప అవార్డును అందించడం సంతోషంగా ఉందని మీరు అందించిన ప్రోత్సాహంతో,స్ఫూర్తితో గ్రామంలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు గ్రామ ప్రజల సహకారంతో ఉత్తమ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు.

## కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఓనపాకల రాజయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమం”





హాజరైన డిప్యూటీ డిఎం హెచ్ఓ లు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య

ఖానాపురం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న ఓనపాకల రాజయ్య ఉద్యోగ పదవి విరమణ కార్యక్రమం స్థానిక రైతు వేదికలో ఘనంగా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం హెచ్ ఓ లు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ కొమురయ్య, స్థానిక సర్పంచ్ దాసరి రమేష్, ఎం ఈ ఓ చరణ్ సింగ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ జ్యోతి, డాక్టర్ అరుణ్ కుమార్ జోషి, పల్లె డాక్టర్లు కల్పన, సునీత, బంధువులు, మిత్రులు పాల్గొన్నారు. డిప్యూటీ డి ఎం హెచ్ ఓ లు మాట్లాడుతూ ప్రతి ఉద్యోగికి రిటైర్మెంట్ తప్పనిసరిగా ఉంటుందని సర్వీసులో చేసిన సేవల వల్లనే మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. డాక్టర్ జ్యోతి మాట్లాడుతూ రాజయ్య చాలా సౌమ్యులని, 37 సంవత్సరాల అనుభవం ఉన్నా కూడా చాలా మామూలుగా ఉండేవారని, ఆరోగ్య కేంద్రంలో సుమారు రెండు సంవత్సరాలుగా విధులు నిర్వహించారని ఎన్నో జాతీయ ఆరోగ్య కార్యక్రమాలలో, కిశోర రక్ష లాంటి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొని విజయవంతంగా నడిపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. అనంతరం రాజయ్యను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య కేంద్రం సిబ్బంది, ఆశా వర్కర్లు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆశాల పెండింగ్ వేతనాలు త్వరగా చెల్లించాలి






- తహసీల్దార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయాల ముందు ఆశా వర్కర్ల ధర్నా
- మద్దతు తెలిపిన మండల బిఆర్ఎస్ నాయకులు

**తరంగాలు, మార్చి 31, నర్సంపేట నియోజకవర్గ ప్రతినిధి**

ఆశాలకు రెండు నెలలుగా పెండింగ్ లో ఉన్న వేతనాలు, ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ( తెలంగాణ గ్రామీణ ఆశా వర్కర్ల యూనియన్ బి.ఆర్.టి.యు అనుబంధ ) సంఘం ఆధ్వర్యంలో ఖానాపురం మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నుండి ఎమ్మార్వో కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వరకు ప్రదర్శన నిర్వహించి కార్యాలయాల ముందు ధర్నా చేయడం జరిగింది. ఈ సందర్భంగా బి.ఆర్.టి.యు జిల్లా అధ్యక్షుడు గోనే యువరాజు మాట్లాడుతూ గత 19 రోజుల నుండి తమ సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని, ప్రజాస్వామ్య పద్ధతిలో తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడానికి ప్రయత్నిస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ యంత్రాంగంతో ఉక్కు పాదం మోపుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో లో పెట్టిన 18 వేల రూపాయల వేతనం, ప్రతి నెల మొదటి తారీఖున వేతనాలు ఇస్తామని చెప్పిన డిమాండ్స్ మాత్రమే అడుగుతున్నారని సమస్యలు పరిష్కరించకుండా మహిళలు అని కూడా చూడకుండా నిర్బంధాలకు గురిచేయడం సరికాదని, రెండు నెలలుగా వేతనాలు పెండింగ్లో ఉంటే వారి కుటుంబాలు ఎలా గడుస్తాయని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యల పరిష్కారం చేయకపోతే బి.ఆర్.టి.యు ఆధ్వర్యంలో మరింత ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆశాల పోరాటానికి బి.ఆర్.ఎస్ పార్టీ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ దాసరి రమేష్, మనుబోతుల గడ్డ సర్పంచ్ శ్రీలత అశోక్, ఆశాల యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లలిత, ఆశాల మండల అధ్యక్షురాలు సంధ్య, బి ఆర్ టి యు మండల అధ్యక్షుడు ఎస్.కె అల్లావుద్దీన్, బి ఆర్ ఎస్ మండల నాయకులు జాటోత్ సదర్ లాల్, ఎస్.కె మౌలానా, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆశా వర్కర్ల ఆందోళనతో రోడ్డెక్కిన మహిళలు

•డిమాండ్ల సాధన వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరిక



**కారేపల్లి టౌన్ తరంగాలు న్యూస్ మార్చి 31**

ఖమ్మం: తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం ఆశా వర్కర్లు రోడ్డెక్కి ఆందోళనకు దిగారు. సీఐటీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ నిరసనలో మహిళా కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ాల్గొన్నారు.పట్టణంలో ర్యాలీగా సాగిన ఈ ఆందోళనలో ఆశా వర్కర్లు చేతబట్టిన ప్లకార్డులు, బ్యానర్లు వారి సమస్యలను స్పష్టంగా ప్రతిబింబించాయి. కనీస వేతనం రూ.18,000 ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, పదవీ విరమణ తరువాత భరోసా కల్పించాలని వారు డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, ఆశా వర్కర్లు ఆరోగ్య రంగంలో కీలక పాత్ర పోషిస్తున్నప్పటికీ ప్రభుత్వం వారి సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. తక్షణమే డిమాండ్లు నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఆందోళనలో పాల్గొన్న మహిళలు నినాదాలతో పట్టణం మార్మోగించారు. తమ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

# మహిళలకు ఎంతో ప్రయోజనం మహాలక్ష్మి పథకం





**హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి**

**హనుమకొండ ప్రతినిధి, మార్చి 31,తరంగాలు** : రాష్ట్రంలోని మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా ప్రయోజనం చేకూరుతుందని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఆర్టీసీ పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులలో ఉచిత ప్రయాణ సౌకర్యం డిసెంబర్ 9, 2023 నుండి విజయవంతంగా కొనసాగుతోంది. ఈ పథకం ద్వారా మహిళలు విస్తృతంగా ప్రయాణాలు చేసి ఇప్పటివరకు సుమారు 290 కోట్ల ప్రయాణాలు చేసి దాదాపు రూ.10,000 కోట్ల మేర ఆదా చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి సంబంధించి పదివేల కోట్ల రూపాయల మేర ఆదా చేరుకోవడం పై హనుమకొండ బస్ స్టేషన్ లో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ, వరంగల్ రీజియన్ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు జీరో టికెట్ ద్వారా ఉచితంగా ప్రయాణించేందుకు తోడ్పడుతుందని అన్నారు. మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకొని ఆర్థికంగా లాభపడుతున్నారని తెలిపారు. ఈ పథకం తెలంగాణ రాష్ట్రంలో విజయవంతంగా అమలవుతోందని, అన్ని వర్గాల మహిళలు దీని ద్వారా ప్రయోజనం పొందుతున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా నిత్యం బస్సుల్లో ప్రయాణించే పలువురు మహిళా ప్రయాణికులను ఆర్టీసీ అధికారులు శాలువాలు, బహుమతులతో సత్కరించారు. వారిలో మల్లికుదుర్ల నుండి హనుమకొండకు ఉన్నత విద్య కోసం ప్రయాణించే విద్యార్థిని బి కావ్య, స్వీపర్‌గా పనిచేస్తూ ప్రయాణించే పి భాగ్య, వ్యవసాయ పనుల నిమిత్తం ప్రయాణించే ఎస్ హైమావతి, స్వయం సహాయక సంఘ సభ్యురాలు రంజనా, ఖమ్మం నుండి వైద్య సేవల కోసం నిత్యం ప్రయాణించే జి రుక్మిణిని సన్మానించారు.ఈ కార్యక్రమంలో వరంగల్ రీజనల్ మేనేజర్ ఎస్ భవాని ప్రసాద్, డిప్యూటీ ఆర్ఎం (ఆపరేషన్స్) కేశరాజు భాను కిరణ్, వరంగల్ వన్ డిపో మేనేజర్ పుప్పాల అర్పిత గారు, సూపర్వైజర్లు మరియు సిబ్బంది పాల్గొన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళల సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అధికారులు తెలిపారు.

## రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ సేవలు అభినందనీయం



**వర్ధన్నపేట ప్రతినిధి,మార్చి 31, తరంగాలు :** రోటరీ క్లబ్ చేపడుతున్న సేవలు అభినందనీయమని వర్ధన్నపేట మండల విద్యాశాఖ అధికారి మామునూరు శ్రీధర్ అన్నారు. రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఆర్టిఎన్.వి బాలకోటి రెడ్డి, ఆర్టిఏ కళ్యాణ్ పొంగులూరి, పార్టీ ఎన్ లక్ష్మీ విసిరెడ్డి, ఆర్ టి ఎన్ డాక్టర్ బాలకోటయ్య చేతుల మీదుగా మంగళవారం వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు కావలసిన రూ.ఒక లక్ష 40 వేల విలువ కలిగిన ఫర్నిచర్, టేబుల్స్, ఫ్యాన్స్, సౌండ్ సిస్టం, ఆల్మరస్ బీరువాలు, నోట్ బుక్స్ అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవెల్లి రవీందర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ వర్ధన్నపేట ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల కు రోటరీ క్లబ్ జూబ్లీహిల్స్ హైదరాబాద్ వారు చేసిన సహాయం మరువలేనిది అన్నారు పేద విద్యార్థులు చదువుకునే పాఠశాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం అభినందనీయం అన్నారు. రోటరీ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజానికి ప్రధానమైన పిల్లర్ వంటి వారని విద్యార్థులకు విలువలతో కూడిన చదువులు నేర్పించాలని కోరారు. చదువు ఉద్యోగ అవకాశాన్ని కల్పిస్తే విలువలు జీవితాన్ని నిలబెడతాయని సూచించారు. విద్యార్థులు ఏకాగ్రతతో కూడిన చదువులు చదవాలని చదువు ఒకటే జీవితాన్ని మార్చేస్తుందని అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వర్ధన్నపేట ప్రభుత్వ పాఠశాలకు సహకారం అందించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఇక్కడ విద్యార్థులు చాలా యాక్టివ్ గా ఉన్నారని చదువులలో మంచి మెలకువలు కలిగిన విద్యార్థులుగా ఇంకా తీర్చిదిద్దాలని కోరారు. విద్యార్థులు తమ సంస్కృతిక కార్యక్రమాల ద్వారా అందరిని అలరించారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కాయిత శ్రీనివాస్, ఉపాధ్యాయులు బ్యూల బెట్రీస్, డి రాజకుమారి, యం అనిత, ఎండి రహీం, టి శ్రీనివాస్, జి సురేష్, సర్వ సుల్తానా, రిజ్వాన, గాయల సుమన్, , తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతో సమాన సమాజ నిర్మాణం సాధ్యం

•జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



**వరంగల్ ప్రతినిధి,మార్చి 31,తరంగాలు** : మహిళా సాధికారతతో సమాన సమాజ నిర్మాణం సాధ్యమని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు.రాణి రుద్రమదేవి జిల్లా మహిళా సమాఖ్య, వరంగల్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు డిఆర్డిఏ మీటింగ్ హాల్‌లో ఘనంగా నిర్వహించబడ్డాయి.

ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సంధ్యారాణి, డీఆర్‌డీఓ రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, మహిళలు తమ అస్తిత్వాన్ని కాపాడుకుంటూ ఆరోగ్యవంతమైన జీవితం గడపాలని సూచించారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించేందుకు మహిళలు ముందుండాలని, ఆర్థికంగా ఎదిగి బలమైన శక్తిగా నిలవాలని ప్రేరణాత్మకంగా పేర్కొన్నారు.జిల్లా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలుగా నిలిచిన మహిళలకు అతిథులు బహుమతులు అందజేశారు.అనంతరం జిల్లా సమాఖ్య తరపున జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డీఆర్‌డీఓతో పాటు హాజరైన మహిళా అధికారులను ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు రజిత, కార్యదర్శి ఉమా, కోశాధికారి స్వప్న, సెర్ప్ , డీఆర్‌డీఏ, ఈజీఎస్ అధికారులు, సిబ్బంది, అన్ని మండలాల సమాఖ్య ప్రతినిధులు, మహిళా ఉద్యోగులు పాల్గొన్నారు.

## వన్నాల వెంకటరమణ ను సన్మానించిన సిద్ధం నరేష్



**వరంగల్ ప్రతినిధి, మార్చి 31,తరంగాలు** : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ ను మంగళవారం వారి స్వగృహంలో సిద్ధం నరేష్ పటేల్(రాష్ట్ర కార్యవర్గ సభ్యులు) మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా అభినందనలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైన సిద్ధం నరేష్ పటేల్ కు డాక్టర్ వన్నాల వెంకటరమణరమణ అభినందనలు తెలియచేశారు.ఈ సందర్భంగా డాక్టర్ వన్నాల వెంకటరమణ మాట్లాడుతూవరంగల్ జిల్లాలో పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని సూచించారు.

# ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలాభిషేకం



**తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ )**

**ఖమ్మం,మార్చి 31,తరంగాలు:** ఖమ్మం మయూర్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) ఆధ్వర్యంలో అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి చిత్రపటానికి పాలభిషేకం చేశారు.ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు మౌనం వీడలాని అన్నారు . సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయని పక్షంలో రాబోయే కాలంలో తగిన ఫలితం అనుభవించక తప్పదని హెచ్చరించారు . గత ప్రభుత్వంలో కూడా అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు . అసెంబ్లీ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల యొక్క ఆవేదనను అర్థం చేసుకొని ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను గురించి మాట్లాడిన అధికార పార్టీ ఎమ్మెల్సీ విజయశాంతి కి ఉద్యమకారుల అందరి తరపున ప్రత్యేక కృతజ్ఞతలను తెలిపారు . ఇలాగే ప్రతి ఒక రాజకీయ పార్టీ మరియు వివిధ కుల సంఘం నాయకులు గళం విప్పి ఉద్యమకారుల తరపున నిలబడి తమకు న్యాయం జరిగేంతవరకు సహాయ సహకారాలతో పాటు మద్దతు తెలపాలని కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు అయినా వాగ్దానాలను నెరవేర్చకపోవడం బాధగా అనిపించిందని , ఎన్నో పథకాలు అమలు చేస్తున్నారని , ఉద్యమకారులకు ప్రయారిటీ ఇచ్చి ఉంటే గౌరవంగా ఉండేదని అభిప్రాయపడ్డారు . దీనిపై కమిటీ వేస్తామని ప్రభుత్వం చెబుతోందని , దాంతో మరింత ఆలస్య మవుతుందని విజయశాంతి తెలిపారు దానిపై ఉద్యమకారులందరూ హర్షం వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో గుంతేటి వీరభద్రం , రడశీ సురేష్ , లింగన బోయిన సతీష్ , బత్తిన మధుగౌడ్ , రవిచంద్ర చౌహాన్ , ఎస్ డి బురాన్ , ఆసిఫ్ , దరిపల్లి వీరబాబు , భుక్య శ్రీనివాస్ నాయక్ , అజ్మీరా వీరన్న నాయక్ , ఎస్.కే.సలీం , గాజుల రవి , మెట్టు వెంకటేశ్వర్లు , దాసరి శ్రీనివాస్ , దొడ్డా శ్రీనివాస్ రెడ్డి , రవీంద్ర నాయక్ , కొట్టే ఉపేందర్ , గాలి రాము గౌడ్ , యాకుబ్ , బచల పద్మాచారి , యస్.కే. నాగులు మీరా తదితరులు పాల్గొన్నారు .

# అట్టహాసంగా టీఎన్జీవోస్ కేంద్ర సంఘం ప్రమాణ స్వీకారోత్సవం





• ఎలాంటి త్యాగాలాకైనా సిద్ధం

• రాష్ట్ర అధ్యక్షులు మారం, ప్రధాన కార్యదర్శి ముజీబ్

**హైదరాబాద్,మార్చి 31,తరంగాలు:** ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఏ త్యాగనికైనా సిద్దమని టీఎన్జీవోస్ అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ పేర్కొన్నారు. మంగళవారం హైదరాబాద్ నాంపల్లి లోని టీఎన్జీవో భవన్ లో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ప్రమాణ స్వీకారం చేశారు. టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షులు గా మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి గా ఎన్నికైన సంగతి విధితమే. ఈ సందర్భంగా వారు భాద్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా కార్యక్రమానికి హాజరైన ఉద్యోగ సంఘ నాయకులతో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ టీఎన్జీవో సంఘం సంక్షేమం, సమస్యల పరిష్కారించే ఎజెండాతో నిర్మాణమైందని అదే లక్ష్యంతో ఎనిమిది దశబ్దాలుగా నిరంతరం పాటుపడుతోందని చెప్పారు. నూతంగా కార్యవర్గంలోకి వచ్చిన వారు సంఘ నియమావాళికి అనుగుణంగా పనిచేయాలని సూచించారు. తమకు పదవులు ముఖ్యం కాదని, ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడమే ఎజెండా అన్నారు. మాపైన నమ్మకముంచి మమ్ముల్ని రెండో పర్యాయం ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు అన్ని జిల్లాల టిఎన్జీవో అధ్యక్ష, కార్యదర్శులకు కేంద్రసంఘం కార్యవర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.



**కేంద్ర నాయకత్వాన్ని సన్మానించిన ఖమ్మం నేతలు**

ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికై పదవీ భాద్యతలు స్వీకరించిన జె ఏ సి చైర్మన్, టిఎన్జీస్ కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ, అసోసియేట్ అధ్యక్షులు ముత్యాల సత్యనారాయణ గౌడ్, కోశాధికారి ఉమాదేవి, లను శాలువాలు, పూల, మాలాలతో ఘనంగా సన్మానించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం ఖమ్మం జిల్లా నిరంతరంగా శ్రమిస్తోందని దీనికి కేంద్ర సంఘం నాయకత్వం సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని పేర్కొన్నారు, అలాగే ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలో ప్రతినిధ్యం కల్పించినందుకు కేంద్ర సంఘం అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కేంద్ర సంఘం కార్యదర్శి జడ్ ఎస్ జయపాల్, టిఎన్జీవోస్ జిల్లా అసోసియెట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గాప్రసాద్, నాయకులు బిట్టా ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు...

**కేంద్ర సంఘం ఆర్గనైజింగ్ కార్యదర్శి గా జయపాల్**

ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి కేంద్ర సంఘంలోకి తీసుకున్న జడ్ ఎస్ జయపాల్ కు రాష్ట్ర సంఘం ప్రచార కార్యదర్శి పదవిని కేటాయించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లు జయపాల్ ను ఘనంగా సన్మానించారు. సంఘం ప్రతిష్ట ఇనుమాడించేలా నడుచుకోవాలని ఆకాంక్షించారు ఈసందర్భంగా జయపాల్ మాట్లాడుతూ తనకు పదవి ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. తనకు కేంద్ర సంఘం లో అవకాశం కలిపించినదుకు అధ్యక్షులు మారం జగదీశ్వర్, ప్రధాన కార్యదర్శి ఎస్ ఎం ముజీబ్ హుస్సేనీ లకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపేరు కేంద్ర సంఘానికి ప్రతిపాదించినందుకు ఖమ్మం జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, అసోసియెట్ అధ్యక్షులు కొమరగిరి దుర్గప్రసాద్, ఇతర సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు..

## కథనార్‌తో మళ్లీ బలమైన పాత్రలో అనుష్క

**ట్రైలర్ విడుదల చేసిన చిత్రబృందం**

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది.శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో అనుష్కతో పాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న ఈ సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది.

# ఆరూరి మాటలు హాస్యాస్పదం

- పూటకో పార్టీ మారే నాయకులు అభివృద్ధి గురించి మాట్లాడటం సిగ్గుచేటు
- ప్రజలను మోసం చేసిన వారు ఇప్పుడు విమర్శలు చేయడం విడ్డూరం
- మా ఎమ్మెల్యే నాగరాజుపై మాట్లాడే ముందు మీ చరిత్ర చూసుకొని మాట్లాడండి
- కాంగ్రెస్ పార్టీ నాయకుల మీద తప్పుడు వ్యాఖ్యలు చేస్తే చూస్తూ ఊరుకోము
- హెచ్చరించిన కాంగ్రెస్ నాయకులు కుంభం శివపటేల్



**వరంగల్ ప్రతినిధి, మార్చి 31,తరంగాలు** : వర్ధన్నపేట నియోజకవర్గంలోని 14వ డివిజన్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తట్టెడు మట్టి కూడా పోయలేదని మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని, ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నమని మాజీ 14వ డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు, వర్ధన్నపేట నియోజకవర్గ సోషల్ మీడియా నాయకులు కుంభం శివపటేల్ తీవ్రంగా మండిపడ్డారు.శ్రమ మాది -- శిలాఫలకం మీది అంటూ మాట్లాడటం మీలాంటి నాయకులకు తగదన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల ముందు రాత్రికి రాత్రే వందలాది శిలాఫలకాలు (శవ ఫలకాలు) వేసి ప్రజలను మోసం చేసిన చరిత్ర మీది కాదా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు శిలాఫలకాలు పెట్టి, ఎన్నికల తర్వాత ప్రజలను మరచిపోయిన మీలాంటి నాయకులు ఇప్పుడు అభివృద్ధి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు.వర్ధన్నపేట ప్రజలు 2014, 2018లో భారీ మెజారిటీతో గెలిపించినా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం తన సంపద పెంపు మీదే దృష్టి పెట్టారని, విలీన గ్రామాల అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని శివపటేల్ తీవ్రంగా విమర్శించారు.అక్రమ కేసుల గురించి మాట్లాడే ముందు, మీ పాలనలో జరిగిన అక్రమ కేసులు ఐనవోలు మండలంలోని పెరుమండ్లగూడెం గ్రామ రైతులను పోలీస్ స్టేషన్లో వేసి కొట్టించింది మర్చిపోయారా 14వ డివిజన్ మీ సొంత పార్టీ కార్పొరేటర్, నాయకులను, కార్యకర్తలను పోలీస్ స్టేషన్‌లలో వేధింపులకు గురిచేసిన ఘటనలను గుర్తు చేసుకోవాలని సూచించారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలను దశలవారీగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. కానీ 2014లో మీ పార్టీ ఇచ్చిన దళిత సీఎం, దళితులకు 3 ఎకరాల భూమి, నిరుద్యోగ భృతి వంటి హామీలు ఎందుకు అమలు కాలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. కనీసం 14వ డివిజన్ లో మీ బిఆర్ఎస్ పార్టీ హయాంలో మీ పార్టీలోని ఒక దళిత నాయకుడు కార్యకర్తకు అయిన దళిత బంధు ఇచ్చారా అని ప్రశ్నించారు...మా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు ప్రతిపక్ష ప్రజా ప్రతినిధులను కూడా సమానంగా చూస్తూ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని, నిజాలు తెలుసుకోకుండా మాట్లాడటం మానుకోవాలని హెచ్చరించారు. నిరాధార ఆరోపణలు చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ శ్రేణులు చూస్తూ ఊరుకోబోవని స్పష్టం చేశారు. పూటకో పార్టీ మారుతూ రాజకీయ లాభాల కోసం తిరిగే మీలాంటి నాయకులను వర్ధన్నపేట ప్రజలు ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించారని గుర్తు చేశారు. ఇక కూడా అబద్ధాలు, అసత్య ప్రచారాలు చేస్తే రాబోయే ఎన్నికల్లో ప్రజలు మళ్ళీ మీకు కర్ర కాల్చి వాత పెట్టడం తధ్యమన్నారు.రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎమ్మెల్యే నాగరాజు నాయకత్వంలో వర్ధన్నపేట నియోజకవర్గంలోని 13 డివిజన్లలో కాంగ్రెస్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి కార్పొరేషన్‌పై కాంగ్రెస్ జెండా ఎగరవేస్తామని కుంభం శివపటేల్ తెలిపారు.

# నారీశక్తి ప్రతీకలు.. సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు

- ధైర్యం, క్రమశిక్షణతో దేశ రక్షణలో ముందంజ
- ప్రత్యేక శిక్షణతో కీలక బాధ్యతల నిర్వహణ
- మహిళల శక్తికి నిలువెత్తు నిదర్శనం



**న్యూఢిల్లీ, మార్చి 31,తరంగాలు** : దేశ భద్రతలో మహిళల పాత్ర మరింత బలపడుతున్న నేపథ్యంలో సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు నారీశక్తికి ప్రతీకలుగా నిలుస్తున్నారు. కఠిన శిక్షణ, అప్రమత్తత, ధైర్యసాహసాలతో దేశానికి కీలక ఆస్తులను కాపాడుతూ తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారు.

సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌కు చెందిన మహిళా కమాండోలు అత్యున్నత స్థాయి శిక్షణ పొందుతూ క్లిష్ట పరిస్థితుల్లో కూడా సమర్థంగా పనిచేస్తున్నారు. క్రమశిక్షణ, నిబద్ధత, నైపుణ్యంతో వారు నిర్వహిస్తున్న విధులు దేశ భద్రతలో కీలకంగా మారాయి.సమయస్ఫూర్తి, ఖచ్చితత్వం, ధైర్యం వంటి లక్షణాలతో సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు తమ ప్రత్యేకతను చాటుకుంటున్నారు. విమానాశ్రయాలు, పరిశ్రమలు, కీలక సంస్థలు వంటి ప్రదేశాల్లో భద్రతా విధులు నిర్వహిస్తూ దేశానికి అండగా నిలుస్తున్నారు. మహిళలు ఏ రంగంలోనైనా పురుషులతో సమానంగా రాణించగలరనే విషయాన్ని ఈ కమాండోలు నిరూపిస్తున్నారు. సవాళ్లను ఎదుర్కొంటూ దేశ సేవలో అంకితభావంతో పనిచేస్తూ నారీశక్తికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

దేశ భద్రతకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ విధులు నిర్వర్తిస్తున్న ఈ మహిళా కమాండోలు నిజమైన దేశభక్తులుగా గుర్తింపు పొందుతున్నారు. వారి సేవలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి. సీఐఎస్ఎఫ్ మహిళా కమాండోలు చూపుతున్న ధైర్యం, నిబద్ధత దేశానికి గర్వకారణమని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. నారీశక్తి శక్తిని ప్రపంచానికి చాటి చెప్పే ఉదాహరణగా వారు నిలుస్తున్నారు.



# మహాలక్ష్మి పథకం చారిత్రక మైలురాయి



- వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి
- 290 కోట్ల ఉచిత ప్రయాణాలతో రూ.10 వేల కోట్ల చార్జీల ఆదా నేపథ్యంలో విజయోత్సవం
- రూ.200 కోట్లతో ఎలక్ట్రిక్ ఛార్జింగ్ స్టేషన్ ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ వెల్లడి
- అత్యధికంగా ప్రయాణాలు చేసిన మహిళలకు సత్కారం

**వరంగల్ ప్రతినిధి,మార్చి 31,తరంగాలు :** మహాలక్ష్మి పథకం రాష్ట్ర చరిత్రలో ఒక చారిత్రక మైలురాయిగా నిలుస్తుందని వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు.ప్రజాపాలన--ప్రగతి ప్రణాళికలో భాగంగా అమలవుతున్న 99 రోజుల కార్యాచరణలో భాగంగా, ఈ నెల 29 నాటికి మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 290 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు జరిగి సుమారు రూ.10,000 కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా అయిన సందర్భంగా వరంగల్ ఆర్టీసీ ఆధ్వర్యంలో వరంగల్ బస్ స్టేషన్ ఆవరణలో విజయోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారదతో కలిసి మేయర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, మార్చి నెల మహిళల అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని పేర్కొన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టిందని, ఇందుకు రాష్ట్ర ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణాల వల్ల మహిళలు వివిధ



ప్రాంతాల్లో ఉన్న ఉపాధి అవకాశాలను సులభంగా అందిపుచ్చుకుని, తమ ఆర్థిక స్థితిని బలోపేతం చేసుకునే అవకాశం పొందుతున్నారని అన్నారు. దేశంలో ఇతర రాష్ట్రాల్లో లేని విధంగా మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించడం ద్వారా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత మహిళలు పట్టణాలకు వచ్చి వ్యాపారాలు నిర్వహించడం, తమ ఉత్పత్తులను విక్రయించడం సులభమవుతోందని, దీని ద్వారా వారి ఆదాయం పెరుగుతోందని వివరించారు.

అదేవిధంగా, టెక్స్టైల్ పార్క్‌లో కేటెక్స్, యంగ్ వన్ వంటి ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెట్టి ఉపాధి అవకాశాలు సృష్టిస్తున్నాయని, మహిళలకు అవసరమైన శిక్షణ అందించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ డా. సత్య శారద మాట్లాడుతూ, మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా రూ.10 వేల కోట్ల ప్రయాణ చార్జీలు ఆదా కావడం ఒక విశేషమని అన్నారు. వరంగల్ జిల్లాలో సుమారు 6 కోట్ల ఉచిత ప్రయాణాలు నమోదై రూ.270 కోట్ల ఆదా సాధించామని తెలిపారు. ఈ పథకం పట్ల మహిళల్లో పెరుగుతున్న స్పందనను టికెట్ల వినియోగం స్పష్టంగా చూపుతోందని పేర్కొన్నారు.జిల్లా పరిధిలో గీసుగొండ, సంగెం మండలాలకు ఒక్కో ఎలక్ట్రిక్ బస్సును కేటాయించి మహిళా సంఘాల ద్వారా నిర్వహిస్తున్నామని తెలిపారు. అదనంగా రూ.200 కోట్ల వ్యయంతో ఎలక్ట్రిక్ బస్సుల కోసం ఆధునిక ఛార్జింగ్ కేంద్రాన్ని త్వరలో ఏర్పాటు చేయనున్నామని తెలిపారు.అనంతరం అత్యధికంగా బస్సు ప్రయాణాలు చేసిన వివిధ రంగాలకు చెందిన మహిళలను కలెక్టర్, మేయర్ లు శాలువాలతో సత్కరించి బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యా రాణి, స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్ కుమార్, డీఆర్ఓ విజయలక్ష్మి,డీఆర్డీఓ రామ్ రెడ్డి, డిపో మేనేజర్ ధరం సింగ్, అసిస్టెంట్ మేనేజర్ నజియా సుల్తానా, తహసీల్దార్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# ఒంటిచేత్తో పంజాబ్‌ను గెలిపించిన కూపర్..

## పోరాడి ఓడిన గుజరాత్..!



పంతొమ్మిదో సీజన్‌లో వరుసగా నాలుగో మ్యాచ్‌లో ఛేజింగ్ జట్టే విజేతగా నిలిచింది. ఆఖరి ఓవర్ వరకూ ఉత్కంఠ రేపిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ అదిరే బోణీ కొట్టింది. బౌలర్ల విజృంభణతో గుజరాత్ టైటాన్స్‌ను కట్టడి చేసిన పంజాబ్‌ను కూపర్ కొన్నొల్లీ(74 నాటౌట్) ఒంటిచేత్తో గెలిపించాడు. ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(37) మెరుపులతో అలవోకగా లక్ష్యాన్ని అందుకునేలా కనిపించినా.. ఇంప్యాక్ట్ ప్లేయర్ ప్రసిధ్ కృష్ణ(3-29) వరుస వికెట్లతో భయపెట్టాడు. కానీ, చివరిదాకా నిలబడిన కూపర్.. గ్జావియర్ బార్ట్‌లెట్(11 నాటౌట్)తో కలిసి జట్టును గెలిపించాడు. పద్దెనిమిదో సీజన్ రన్నరప్ పంజాబ్ కింగ్స్ విజయంతో పంతొమ్మిదో సీజన్‌ను మొదలెట్టింది. ఉత్కంఠ పోరులో గుజరాత్ టైటాన్స్‌పై వికెట్ల తేడాతో జయభేరి మోగించింది. ప్రధాన ఆటగాళ్లు విఫలమైనా కూపర్ కొన్నొల్లి(74 నాటౌట్) అర్ధశతకంతో జట్టును గెలిపించాడు. ఓవైపు వికెట్లు పడుతున్నా చివరిదాకా నిలబడిన కూపర్ పంజాబ్‌ను విజయ తీరాలకు చేర్చాడు. ముల్లన్‌పూర్‌లో గుజరాత్‌ను 162కే కట్టడి చేసిన పంజాబ్ కింగ్స్‌కు కగిసో రబడ ఆదిలోనే షాకిచ్చాడు. డేంజరస్ ఓపెనర్ ప్రియాన్ష్ ఆర్య(7) అశోక్ శర్మ క్యాచ్ అందుకోగా పెవిలియన్ చేరాడు. 7 పరుగులకే వికెట్ పడిన వేళ కూపర్ కొన్నొల్లి() జతగా మరో ఓపెనర్ ప్రభ్‌సిమ్రన్ సింగ్(37) లు దూకుడుగా ఆడాడు. రెండో వికెట్‌కు76 రన్స్ జోడించిన ఈ జంటను రషీద్ ఖాన్ విడదీశాడు.

జాతీయ దిన పత్రిక
తరంగాలు
THARANGALU DAILY NEWS
బుధవారం, 01 ఏప్రిల్, 2026


# అక్రమార్కులతో...
# అధికారుల కుమ్మక్కు



- తిలా పాపం..తలా పిడికెడు
- నెలనెలా మామూళ్లు ముట్టడంతో సంబంధిత అధికారులు సైలెంట్
- కార్యాలయానీకే పరిమితమైన ఎక్సైజ్ అధికారులు
- ఎక్సైజ్ నిబంధనలు గాలికి
- చర్యలు తీసుకోవాలని స్థానికుల వినతి

**రాయపర్తి, మార్చి 31,తరంగాలు :** రాయపర్తి మండలంలో మద్యం వ్యాపారం హద్దులు దాటుతుందన్న ఆరోపణలు వస్తున్నాయి. లక్కీ డ్రా ద్వారా అదృష్టం కలిసి రావడంతో మద్యం వ్యాపారంలో అడుగుపెట్టిన వారంతా అడ్డగోలు సంపాదనకు ఎగబడుతున్నారు.దింతో మద్యం షాపు యజమానులు సిండికేట్ దందాకు తెరలేపారు. దీనికి తోడుగా మద్యం వ్యాపారస్తులతో ఎక్సైజ్ అధికారులు కుమ్మకు కావడంతో ఎక్సైజ్ నిబంధనలు గాలికి వదిలేసి ఇష్టానుసారంగా వ్యాపారం కొనసాగిస్తు న్నారనే ఆరోపణలు వెల్లువెతు_తున్నాయిద.సంబంధిత అధికారులకు నెలవారీగా మాముళ్లను ముట్టజెప్పడంతో సైలెంట్ అయిపోతున్నారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

అధిక లాభాలు గడించేందుకు బెల్టుషాపుల నిర్వాహకులతో ఒప్పందం చేసుకుని సిండికెట్ వ్యాపారస్తులు అడ్డదారులు తొక్కుతున్నారు.తిలా పాపం..తలా పిడికెడు అన్న చందంగా నీకింత... నాకింత అన్నట్లు సామాన్య ప్రజల కష్టాన్ని సిండికేట్ వ్యాపారస్తులు, ఎక్సైజ్ అధికారులు సొమ్ముచేసుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి.వైన్స్ షాప్ యజమానులు ఎమ్మార్పీ రేటు కంటే అధిక ధరలకు మద్యం విక్రయించిన కూడా సంబంధిత అధికారులు మామూళ్ల మత్తులో జోగుతున్నారే తప్ప వైన్ షాపుల వైపు కన్నెత్తి చూడకుండా కార్యాలయానీకె పరిమితమవుతున్నారని మండల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వైన్స్ యజమాలు నెల నెల ఇచ్చే మామూళు తీసుకుంటూ ఎక్సైజ్ అధికారులు అసలు వారు చేసే ఉద్యోగ బాధ్యతల్ని విస్మరిస్తున్నారనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ప్రభుత్వం ఇచ్చే జీతాలు తీసుకుంటూ ఉద్యోగ బాధ్యతల్ని సక్రమంగా నిర్వహించకుండా అక్రమార్కులతో కుమ్మకై ఆబ్కారి వ్యవస్థకు చెడ్డపేరు తీసుకువస్తున్న అధికారులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవడం తో పాటు బెల్ట్ షాపులకు మద్యం తరలిస్తున్న వైన్ షాపులను సీజ్ చేయాలని ప్రజలకు కోరుతున్నారు.




# సరదా ప్రాంక్స్‌తో సందడి

- అంతర్జాతీయ నవ్వుల దినోత్సవం విశేషాలు
- ఏప్రిల్ ఫూల్స్ డే చారిత్రక నేపథ్యం
- సామాజిక మాధ్యమాల్లో పెరిగిన ప్రాంక్స్ క్రేజ్

**డెస్క్, మార్చి 31తరంగాలు (ప్రతినిధి):** ప్రతి ఏటా ఏప్రిల్ 1వ తేదీని ప్రపంచవ్యాప్తంగా 'ఏప్రిల్ ఫూల్స్ డే'గా జరుపుకుంటారు. స్నేహితులు, కుటుంబ సభ్యులు మరియు సహోద్యోగులను చిన్నపాటి అబద్ధాలతో లేదా వింత చేష్టలతో నమ్మించి, ఆపై వారు ఆశ్చర్యపోయాక 'ఏప్రిల్ ఫూల్' అని అరవడం ఈ రోజు ప్రత్యేకత. ఇది ఒకరిని తక్కువ చేయడానికో లేదా అవమానించడానికో చేసే పని కాదు, కేవలం దైనందిన జీవితంలోని ఒత్తిడిని మర్చిపోయి కాసేపు నవ్వుకోవడానికి కేటాయించిన సమయం. ఈ సంప్రదాయం వెనుక అనేక కథలు ప్రచారంలో ఉన్నప్పటికీ, నవ్వుకు భాషా భేదం లేకుండా అందరూ దీనిని ఆస్వాదిస్తారు. చారిత్రక ఆధారాల ప్రకారం, 16వ శతాబ్దంలో ఫ్రాన్స్ దేశం జూలియన్ క్యాలెండర్ నుండి గ్రెగోరియన్ క్యాలెండర్‌కు మారినప్పుడు ఈ సంప్రదాయం మొదలైందని చెబుతారు. అప్పట్లో కొత్త సంవత్సరం ఏప్రిల్ 1న ప్రారంభమయ్యేది, కానీ క్యాలెండర్ మారాక అది జనవరి 1కి మారింది. ఈ మార్పు తెలియక ఇంకా ఏప్రిల్ 1నే కొత్త సంవత్సరంగా భావించి వేడుకలు చేసుకునే వారిని ఇతరులు 'ఏప్రిల్ ఫూల్స్' అని పిలిచేవారు. కాలక్రమేణా ఈ సరదా అలవాటు ఐరోపా అంతటా వ్యాపించి, బ్రిటీష్ వారి ద్వారా ప్రపంచమంతటా విస్తరించింది. నేడు ఇది ఒక అంతర్జాతీయ వేడుకగా రూపాంతరం చెందింది.

ప్రస్తుత డిజిటల్ యుగంలో ఏప్రిల్ ఫూల్స్ డే వేడుకలు సరికొత్త పుంతలు తొక్కుతున్నాయి. ఫేస్‌బుక్, వాట్సాప్ మరియు ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో రకరకాల ఫన్నీ మీమ్స్, ప్రాంక్ వీడియోలు విపరీతంగా హల్చల్ చేస్తాయి. పెద్ద పెద్ద కంపెనీలు కూడా తమ వినియోగదారులను ఆకర్షించడానికి వింతైన ప్రకటనలు చేస్తూ సరదాగా ఆటపట్టిస్తుంటాయి. ఉదాహరణకు, గూగుల్ వంటి సంస్థలు గతంలో ఊహించని ఫీచర్లను పరిచయం చేస్తున్నట్లు ప్రకటించి, చివరకు అది ఏప్రిల్ ఫూల్ ప్రాంక్ అని వెల్లడించడం ద్వారా ప్రజలను ఆశ్చర్యపరిచాయి. ఇది వినియోగదారులలో ఒక రకమైన కుతూహలాన్ని పెంచుతుంది.

ఏప్రిల్ ఫూల్స్ డే రోజున చేసే ప్రాంక్స్ కేవలం వినోదం కోసమే ఉండాలి తప్ప, ఇతరులకు హాని కలిగించేవిగా ఉండకూడదు. ముఖ్యంగా ఆరోగ్య సమస్యలు, ప్రమాదాలు లేదా తీవ్రమైన వ్యక్తిగత విషయాల గురించి తప్పుడు వార్తలు ప్రచారం చేయడం ఏమాత్రం సమంజసం కాదు. సరదా కోసం చేసే



అబద్ధం అవతలి వ్యక్తికి ఆందోళన కలిగించకుండా ఉంటేనే ఆ నవ్వుకు విలువ ఉంటుంది. అందుకే ప్రాంక్స్ చేసే వారు సందర్భాన్ని బట్టి జాగ్రత్తగా వ్యవహరించాలని, ఎవరి మనోభావాలు దెబ్బతినకుండా కేవలం హాస్యం పండేలా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. అతి ఉత్సాహం కొన్నిసార్లు అనర్థాలకు దారితీసే అవకాశం ఉంది.

ముగింపుగా చూస్తే, ఏప్రిల్ ఫూల్స్ డే అనేది మానవ సంబంధాల్లోని సాన్నిహిత్యాన్ని పెంచే ఒక చక్కని అవకాశం. బిజీ లైఫ్ స్టైల్‌లో మునిగిపోయిన మనిషికి ఒక రోజు వినోదాన్ని పంచడం దీని ముఖ్య ఉద్దేశ్యం. నవ్వు నాలుగు రకాలుగా మేలు చేస్తుంది అన్నట్లుగా, ఇలాంటి సరదా వేడుకలు మానసిక ప్రశాంతతకు దోహదపడతాయి. రేపు మీరు కూడా మీ ఆత్మీయులతో కలిసి ఈ నవ్వుల పండుగను జరుపుకుంటూ, ఆరోగ్యకరమైన హాస్యాన్ని పంచుకోవాలని ఆశిద్దాం. ఏప్రిల్ 1 కేవలం తెలివితక్కువతనాన్ని చూపే రోజు కాదు, సృజనాత్మకమైన హాస్యాన్ని పంచే రోజుగా గుర్తుంచుకోవాలి.

ఈ వేడుకల వెనుక ఉన్న సామాజిక కోణాన్ని పరిశీలిస్తే, మనిషిలోని హాస్య చతురతను వెలికితీయడానికి ఇది ఒక వేదికగా నిలుస్తుంది. వివిధ దేశాల్లో రకరకాల పేర్లతో ఈ రోజును జరుపుకుంటారు. స్కాట్లాండ్‌లో దీనిని 'గాకీ డే' అని, ఫ్రాన్స్‌లో 'పాయిసన్ డి ఏప్రిల్' (ఏప్రిల్ చేప) అని పిలుస్తారు. పేర్లు ఏవైనా, అంతిమ లక్ష్యం మాత్రం అందరినీ నవ్వించడమే. ఈ ఆధునిక కాలంలో ఒత్తిడితో కూడిన జీవనశైలిలో ఇలాంటి చిన్న చిన్న సరదాలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి. స్నేహితుల మధ్య ఉన్న అపార్థాలను తొలగించి, వారిని దగ్గర చేయడానికి కూడా ఇవి ఉపయోగపడతాయి.

టెక్నాలజీ పెరిగిన తర్వాత, ఏప్రిల్ ఫూల్స్ డే సందర్భంగా వచ్చే ఫేక్ న్యూస్ పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండటం కూడా అవసరం. కొన్నిసార్లు అతి ఉత్సాహవంతులు చేసే ప్రాంక్స్ వల్ల పోలీసు మరియు అత్యవసర సేవలపై అనవసర ఒత్తిడి పడే అవకాశం ఉంది. బాధ్యతాయుతమైన పౌరులుగా మనం చేసే సరదా ఇతరుల భద్రతకు ముప్పు కలిగించకూడదు. ముఖ్యంగా ప్రభుత్వ పరమైన నిర్ణయాలు లేదా అత్యవసర పరిస్థితుల గురించి జోకులు వేయడం మానుకోవాలి. నిజమైన హాస్యం ఎప్పుడూ ఇతరులను ఇబ్బంది పెట్టకుండా కేవలం వినోదాన్ని మాత్రమే పంచాలి.

పాఠశాలలు మరియు కళాశాలల్లో విద్యార్థులు ఈ రోజును ఎంతో ఉత్సాహంగా జరుపుకుంటారు. తరగతి గదిలో టీచర్లను లేదా తోటి విద్యార్థులను ఆటపట్టించడం వారికి ఒక మధుర జ్ఞాపకంగా మిగిలిపోతుంది. ఆఫీసుల్లో కూడా సహోద్యోగుల మధ్య ఉండే గంభీరమైన వాతావరణాన్ని తగ్గించడానికి ఇలాంటి సరదా ఘటనలు దోహదపడతాయి. పని ఒత్తిడి నుండి కాసేపు ఉపశమనం లభించడం వల్ల ఉద్యోగుల పనితీరు కూడా మెరుగుపడే అవకాశం ఉందని కొన్ని సర్వేలు చెబుతున్నాయి. అయితే ఆఫీసు మర్యాదలను అతిక్రమించకుండా ఈ వేడుకలు జరుపుకోవడం ఎంతో ముఖ్యం. ప్రకృతి పరంగా చూస్తే, ఏప్రిల్ నెల వసంత రుతువుకు చిహ్నం. కొత్త చిగుళ్లు, పూలతో ప్రకృతి ఎంతో అందంగా కనిపిస్తుంది. ఇలాంటి ఆహ్లాదకరమైన వాతావరణంలో వచ్చే ఏప్రిల్ ఫూల్స్ డే మన మనసుల్లో కూడా కొత్త ఉత్సాహాన్ని నింపుతుంది. గతాన్ని మర్చిపోయి, వర్తమానంలో సంతోషంగా ఉండాలని ఈ రోజు మనకు గుర్తుచేస్తుంది. మనుషుల మధ్య దూరాన్ని తగ్గించి, ప్రేమాభిమానాలను పెంపొందించేలా ఇలాంటి వేడుకలను నిర్వహించుకోవాలి. నవ్వు అనేది ఒక మందు లాంటిది, అది మనిషిని ఆరోగ్యంగా ఉంచడమే కాకుండా చుట్టూ ఉన్న వారికి కూడా సంతోషాన్ని పంచుతుంది. ఏప్రిల్ ఫూల్స్ డే రోజున మనం తీసుకునే జాగ్రత్తలే ఆ రోజును విజయవంతం చేస్తాయి. ఇతరుల బలహీనతలను ఎగతాళి చేయకుండా, కేవలం సందర్భోచితమైన హాస్యాన్ని పండించాలి. ఈ రోజును ఒక పండుగలా భావించి, అందరం కలిసి నవ్వుకుందాం.

సమాజంలో ద్వేషం కంటే హాస్యానికి ఎక్కువ ప్రాముఖ్యత ఉందని నిరూపిద్దాం. ప్రతి ఒక్కరూ ఈ రోజును బాధ్యతాయుతంగా, సరదాగా జరుపుకోవాలని మనసారా కోరుకుందాం. ఏప్రిల్ 1 కేవలం ఒక తేదీ మాత్రమే కాదు, అది మనలోని చిన్నపిల్లాడిని నిద్రలేపే ఒక అద్భుతమైన అవకాశం.

(ఎడిటోరియల్)

# సామాన్యుడిపై మార్పుల ప్రభావం

- 2026-27 ఆర్థిక సంవత్సరంలోకి అడుగుపెడుతున్న భారత్
- బడ్జెట్ ప్రతిపాదనలు మరియు కొత్త పన్ను నిబంధనల అమలు
- బ్యాంకింగ్ మరియు డిజిటల్ లావాదేవీల్లో కీలక మార్పులు

**డెస్క్, మార్చి 31 తరంగాలు (ప్రతినిధి):** భారతదేశం రేపటి నుండి అంటే ఏప్రిల్ 1, 2026 నుండి కొత్త ఆర్థిక సంవత్సరం 2026-27లోకి అధికారికంగా అడుగుపెడుతోంది. ప్రతి ఏటా ఈ తేదీన కేంద్ర ప్రభుత్వం గత ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతిపాదనలు చట్టబద్ధంగా అమలులోకి వస్తాయి. ఈ మార్పులు కేవలం ప్రభుత్వ లెక్కలకే పరిమితం కాకుండా, సామాన్య ప్రజల జేబులపై, గృహ బడ్జెట్‌లపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతాయి. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారులు, చిన్న వ్యాపారులు మరియు పెట్టుబడిదారులు ఈ రోజు నుండి అమల్లోకి వచ్చే కొత్త నిబంధనలను నిశితంగా గమనించాల్సి ఉంటుంది. దేశ ఆర్థిక వ్యవస్థలో ఒక కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతున్న తరుణంలో, మార్పులకు అనుగుణంగా ఆర్థిక ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం ఎంతో అవసరం.ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో ఆదాయపు పన్ను నిబంధనలలో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. గత బడ్జెట్‌లో ప్రకటించిన విధంగా కొత్త పన్ను విధానాన్ని ఎంచుకున్న వారికి మరిన్ని ప్రయోజనాలు చేకూరనున్నాయి. స్టాండర్డ్ డిడక్షన్ పరిమితి పెంపు మరియు పన్ను స్లాబుల పునర్వ్యవస్థీకరణ రేపటి నుండే అమలులోకి వస్తాయి. దీనివల్ల మధ్యతరగతి వేతన జీవులకు కొంత ఉపశమనం లభించే అవకాశం ఉంది. అయితే, పాత పన్ను విధానాన్ని కొనసాగించే వారు మినహాయింపుల విషయంలో జాగ్రత్తగా ఉండాలి. పన్ను ఆదా కోసం చేసే పెట్టుబడులను ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం నుండే పక్కాగా ప్లాన్ చేసుకుంటే, ఆఖరి నిమిషంలో ఒత్తిడిని తగ్గించుకోవచ్చని ఆర్థిక నిపుణులు సూచిస్తున్నారు. బ్యాంకింగ్ రంగంలో కూడా రేపటి నుండి కొన్ని ముఖ్యమైన మార్పులు సంభవించనున్నాయి. కనీస నిల్వ నిబంధనలు, చెక్కు బుక్కుల జారీ రుసుములు మరియు డిజిటల్ లావాదేవీలపై సర్వీస్ ఛార్జీలలో బ్యాంకులు మార్పులు చేసే అవకాశం ఉంది. అలాగే, బీమా పాలసీలకు సంబంధించి కేవైసీ నిబంధనలు మరింత కఠినతరం కానున్నాయి. ప్రతి పాలసీదారుడు తమ ఆధార్ మరియు పాన్ కార్డులను ఇన్సూరెన్స్ కంపెనీలతో అనుసంధానించడం తప్పనిసరి కానుంది. దీనివల్ల క్లెయిమ్ సెటిల్మెంట్ ప్రక్రియ వేగవంతం కావడమే కాకుండా, పారదర్శకత కూడా పెరుగుతుంది. ఖాతాదారులు తమ బ్యాంక్ ఖాతాల స్థితిగతులను ఒకసారి సరిచూసుకోవడం మరియు కొత్త చార్జీల గురించి అవగాహన పెంచుకోవడం ఉత్తమం. డిజిటల్ చెల్లింపుల వ్యవస్థ అయిన యూపీఐ లావాదేవీలకు సంబంధించి కూడా కొన్ని అప్‌డేట్స్ ఉన్నాయి. పెద్ద మొత్తంలో జరిగే వ్యాపార లావాదేవీలపై స్వల్పంగా అదనపు ఛార్జీలు పడే అవకాశం ఉందని సమాచారం. అయితే, సాధారణ వినియోగదారులకు చేసే చిన్న చిన్న చెల్లింపులపై ఎటువంటి భారం ఉండదు. మరోవైపు, మ్యూచువల్ ఫండ్స్ మరియు స్టాక్ మార్కెట్ పెట్టుబడులపై వచ్చే లాభాలపై పన్ను గణనలో కొత్త పద్ధతులు అమలులోకి వస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడిదారులు తమ పోర్ట్‌ఫోలియోను ఒకసారి సమీక్షించుకోవడానికి ఇది సరైన సమయం. ప్రభుత్వ పొదుపు పథకాలైన పీపీఎఫ్ మరియు సుకన్య సమృద్ధి యోజన వడ్డీ రేట్లలో కూడా స్వల్ప మార్పులు ఉండే అవకాశం ఉందని ఆర్థిక వర్గాలు భావిస్తున్నాయి.

ఆటోమొబైల్ మరియు ఎలక్ట్రానిక్ రంగాలలో కూడా ధరల మార్పులు రేపటి నుండి కనిపిస్తాయి. ముడి సరుకుల ధరల పెరుగుదల మరియు కొత్త ఉద్గార నియమాల నేపథ్యంలో పలు కార్ల కంపెనీలు తమ వాహనాల ధరలను పెంచుతున్నట్లు ఇప్పటికే ప్రకటించాయి. అలాగే, విదేశాల నుండి దిగుమతి చేసుకునే ఎలక్ట్రానిక్ వస్తువులపై కస్టమ్స్ డ్యూటీలో మార్పుల వల్ల మొబైల్ ఫోన్లు, ల్యాప్‌టాప్‌ల ధరలలో హెచ్చుతగ్గులు ఉండవచ్చు. మొత్తానికి, 2026-27 ఆర్థిక సంవత్సరం అటు సవాళ్లతో కూడి ఉన్నప్పటికీ, క్రమశిక్షణతో కూడిన ఆర్థిక ప్రణాళిక ఉంటే సామాన్యులు తమ లక్ష్యాలను సులభంగా చేరుకోవచ్చు. కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆర్థిక సుస్థిరతను, వృద్ధిని తీసుకురావాలని ఆకాంక్షిద్దాం. వ్యాపారస్తుల విషయానికి వస్తే, జీఎస్టీ నిబంధనల్లో కూడా కొన్ని సరళీకరణలు లేదా మార్పులు రేపటి నుండి అమల్లోకి వస్తాయి. చిన్న మరియు మధ్యతరగతి పరిశ్రమలకు ఊతం ఇచ్చేలా ఇన్వాయిస్ అప్‌లోడింగ్ మరియు రీఫండ్ ప్రక్రియలో వేగం పెరగనుంది. డిజిటల్ రూపంలో వ్యాపార లావాదేవీలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం మరిన్ని ప్రోత్సాహకాలను ప్రకటించింది. దీనివల్ల నల్లధనం అదుపులోకి రావడమే కాకుండా, పారదర్శకమైన ఆర్థిక లావాదేవీలకు మార్గం సుగమం అవుతుంది. ఎగుమతిదారులు తమ వ్యాపారాలను అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లడానికి అవసరమైన రుణ సదుపాయాలు కూడా ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో మరింత సులభతరం కానున్నాయి.

మరోవైపు, రియల్ ఎస్టేట్ రంగంలో పెట్టుబడులు పెట్టేవారికి కూడా కొత్త నిబంధనలు వర్తిస్తాయి. గృహ రుణాలపై వడ్డీ రాయితీలు మరియు కొత్త ప్రాజెక్టుల రిజిస్ట్రేషన్ ఫీజులలో రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది. గృహ కొనుగోలుదారులు తమ ఆర్థిక భారాన్ని తగ్గించుకోవడానికి ఈ కొత్త పథకాలను ఉపయోగించుకోవచ్చు. పర్యావరణ హితమైన 'గ్రీన్ హోమ్స్' నిర్మించే వారికి ప్రత్యేక పన్ను మినహాయింపులు కూడా అందజేయనున్నారు. పట్టణ ప్రాంతాల్లో మధ్యతరగతి ప్రజలకు అందుబాటు ధరల్లో ఇళ్లను నిర్మించే దిశగా రియల్ ఎస్టేట్ డెవలపర్లు తమ ప్రణాళికలను మార్చుకుంటున్నారు. దీనివల్ల సొంత ఇంటి కల నిజం చేసుకోవాలనుకునే వారికి ఇది ఒక మంచి అవకాశంగా నిలుస్తుంది. విద్య మరియు ఆరోగ్య రంగాలలో కూడా ప్రభుత్వ కేటాయింపులు రేపటి నుండే కార్యరూపం దాల్చనున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన మరియు ఆరోగ్యశ్రీ వంటి పథకాల కింద చికిత్స పరిమితి పెంపు వంటి నిర్ణయాలు ప్రజలకు చేరువవుతాయి. ఉన్నత విద్య కోసం విదేశాలకు వెళ్లే విద్యార్థుల విద్యారుణాలపై వడ్డీ సర్దుబాటు మరియు విదేశీ మారక ద్రవ్య నిబంధనలు కూడా కొంత మేర మారవచ్చు. సామాజిక భద్రతా పథకాల కింద వృద్ధాప్య పింఛన్లు మరియు వితంతు పింఛన్ల పంపిణీలో నూతన విధానాలను ప్రవేశపెట్టడం ద్వారా లబ్ధిదారులకు నేరుగా నగదు బదిలీ సజావుగా సాగేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు గొప్ప చేదోడుగా మారుతుంది.

టెక్నాలజీ రంగంలో కృత్రిమ మేధ మరియు 5+ సేవల విస్తరణకు ఈ కొత్త ఆర్థిక సంవత్సరంలో అధిక ప్రాధాన్యత లభించనుంది. స్టార్టప్ కంపెనీలకు పన్ను సెలవు కాలాన్ని పొడిగించడం వల్ల యువ పారిశ్రామికవేత్తలు కొత్త ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టనున్నారు. డిజిటల్ ఇండియా మిషన్ కింద మారుమూల గ్రామాలకు ఇంటర్నెట్ సౌకర్యం కల్పించే పనులు వేగవంతం కానున్నాయి. ఇ-కామర్స్ రంగంలో వినియోగదారుల హక్కులను కాపాడేందుకు కొత్త నిబంధనలు కూడా అమలులోకి రానున్నాయి. ఆన్‌లైన్ మోసాలను అరికట్టడానికి సైబర్ భద్రతపై ప్రభుత్వం భారీగా పెట్టుబడులు పెట్టడం ద్వారా ప్రజల డిజిటల్ ఆస్తులకు రక్షణ కల్పించనుంది. 2026-27 ఆర్థిక సంవత్సరం భారతదేశాన్ని ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ వైపు నడిపించే ఒక మైలురాయిగా నిలవనుంది. అంతర్జాతీయ మార్కెట్లో చమురు ధరల హెచ్చుతగ్గులు మరియు ద్రవ్యోల్బణం వంటి సవాళ్లు ఎదురైనప్పటికీ, పటిష్టమైన ఆర్థిక సంస్కరణలతో వాటిని అధిగమించవచ్చు. పౌరులు కూడా మారుతున్న కాలానికి అనుగుణంగా తమ వ్యయాలను నియంత్రించుకుంటూ, పొదుపు అలవాట్లను పెంచుకోవాలి. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారందరికీ సకాలంలో అందినప్పుడే నిజమైన ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుంది. దేశాభివృద్ధిలో భాగస్వాములు కావడానికి ఈ కొత్త ఆర్థిక సంవత్సరం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తినిస్తుందని ఆశిద్దాం. ఏప్రిల్ 1 కేవలం క్యాలెండర్ మార్పు మాత్రమే కాదు, ఒక కొత్త ఆర్థిక ప్రస్థానానికి నాంది.